
ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

గురువారం 18, మే 2023 16 పేజీలు





## ముంపు మండలాల సమస్యను.. కేంద్రం దృష్టికి..

# తీసుకెళ్తా

నేను తమిళనాడు ఆడపడుచును తెలంగాణకు అక్కను...

ఆదివాసీల సమస్యలు విన్నప్పుడు బాధ కలిగింది..

భద్రాద్రి ఎదుర్కొంటున్న విభజన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా..

ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని భద్రాద్రి రామయ్యను కోరుకున్నా..

గవర్నర్ తమిళసై సౌందరరాజన్

రాష్ట్ర ప్రథమ పౌరురాలికి పూర్ణకుంభంతో స్వాగతం పలికిన దేవస్థానం అధికారులు

**భద్రాచలం, ప్రభాతవార్త :** భద్రాచలం నియోజకవర్గంలో ముంపు మండలాల సమస్యలను కేంద్రం దృష్టికి తీసుకెళ్తానని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళసై సౌందరరాజన్ అన్నారు. తాను తమిళనాడు రాష్ట్ర ఆడపడుచునని .. తెలంగాణ రాష్ట్ర ప్రజల అక్కనని, ఆదివాసీల సమస్యలు విన్నప్పుడు తనకు చాలా బాధకలిగిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వానికి స్వయంగా లిఖితపూర్వంగా వినతిపత్రం ఇచ్చి సమస్యల పరిష్కార దిశగా కృషి చేస్తానని ఆదివాసీ ప్రజలకు హామీ ఇచ్చారు. బుధవారం ఆదివాసీలతో ముఖాముఖి కార్యక్రమానికి గవర్నర్ హాజరయ్యారు. ఈ కార్యక్రమం నిమిత్తం హైద్రాబాద్‌లోని రాజ్‌భవన్ నుండి మంగళవారం బయలుదేరి రాత్రికి రైలు మార్గం ద్వారా కొత్తగూడెం చేరుకున్నారు. గవర్నర్ రాక సందర్భంగా భద్రాద్రికొత్తగూడెం జిల్లా కేంద్రంలో రైల్వే స్టేషన్ నందు జిల్లా కలెక్టర్ అనుదీప్, ఎస్పీ వినీత్, జిల్లా జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు పుష్ప గుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు. అక్కడ నుండి నేరుగా రోడ్డు మార్గం ద్వారా బూర్గంపహాడ్ మండలం సారపాకలోని ఐటీసీ పీఎస్‌పీడీ గెస్ట్‌హౌస్‌కు చేరుకున్నారు.

2లో..

## విద్యా సంస్థల్లో ఉద్భవించిన ప్రతిపక్ష స్వరం ?

వివరాలు 6 లో..

ఖమ్మం శ్రీ చైతన్య విద్యా సంస్థలో రాజకీయ పొగలు

గవర్నర్‌ను శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలకు ఆహ్వానించడంతో వెలుగులోకి వచ్చిన చర్చ

నిత్యం వివాదాలకు అడ్డాగా మారిన విద్యా సంస్థగా ముద్ర

ఓ పైపు రాజ్‌భవన్‌కు ప్రగతి భవన్‌కు మధ్య పెరుగుతున్న వైరం

మరోవైపు మంత్రి పువ్వాడ ఇలాకాలో చైతన్య విద్యా సంస్థలు చాప కింద నీరులా కమలం చక్రం ?

ఖమ్మంలో హాట్ టాఫిక్‌గా మారిన గవర్నర్ పర్యటన

## బడాబాబుల బహుళ అంతస్తులు

**కొత్తగూడెం మున్సిపాలిటీ, ప్రభాతవార్త:** 'డబ్బుకు లోకం దాసోహం... అన్నట్లు డబ్బులుంటే చాలు ఎలాంటి పనికైనా పర్మీషన్లు వెంటనే వచ్చేస్తున్నాయని ఇక్కడ జరుగుతున్న నిర్మాణాలు చూస్తే ఆ మాట చెప్పక తప్పదు. అసలు ఎలాంటి పత్రాలు లేకపోయినా సరే మొత్తం నకిలీ పత్రాలతోనే వ్యాపారాలు దర్జాగా చేసేసుకుంటున్నారు. అసలు మామూలు భవనాలైతే ఏదో అనుకోవచ్చు ఏకంగా బహుళ అంతస్తులే కట్టేస్తున్నారు. బహుళ అంతస్తులకు అనుమతులు తప్పక తీసుకోవాలనే నిబంధన ఉన్నా కానీ వాటిని తుంగలో తొక్కి ఓ ప్రముఖ కంపెనీ వారు ఇలా దర్జాగా నిర్మాణాలు చేస్తున్నా అధికారులు మాత్రం ఏమీ చెప్పకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది.

అనధికార పర్మిషన్లు అక్రమ కట్టడాలు

నిర్మాణాలు చేపట్టిన భూములకు రైతుబందు

ధరణిలో నేటికీ వ్యవసాయ భూమిగా పేరు

షరతులు పక్కన పెట్టి నిర్మాణాలు

అధికారులు కన్నెర్ర చేసినా..?

నకిలీ పత్రాలను సృష్టించారా..?



2 లో..

## ఖమ్మంలో పిల్లల కిడ్నాప్ కలకలం



**ఖమ్మం, ప్రభాతవార్త**

ఖమ్మంలోని చెరువు బజార్‌లో బుర్ఖా ధరించి అనుమానస్పదంగా తిరుగుతున్న వ్యక్తికి స్థానికులు దేహశుద్ధి చేశారు. స్కూటీపై బుర్ఖాలో వచ్చి బజార్‌లో అడుకుంటున్న చిన్నారులను కిడ్నాప్ చేసేందుకు యత్నించాడని పెద్దలను చూసి పారిపోతుండగా పట్టుకొని దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించినట్లు చెప్పారు. పోలీసులు అతడి వివరాలు సేకరించే పనిలో పడ్డారు. అలాంటి వ్యక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు కోరుతున్నారు.

## ఈ నెల 21న ఖమ్మంలో పొంగులేటి ఆత్మీయ సమ్మేళనం



**ఖమ్మం, ప్రభాతవార్త :**

ఖమ్మం నియోజకవర్గ స్థాయి పొంగులేటి ఆత్మీయ సమ్మేళనం ఈ నెల 21న వైరా రోడ్డులోని ఎస్ఆర్ గార్డెన్ వెనుక స్థలంలో సాయంత్రం 5గంటలకు నిర్వహించనున్నట్లు పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరి దయార్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమ్మేళనంలో కార్యకర్తలు, నాయకుల సలహాలు, సూచనలు, మద్దతుతో భవిష్యత్ రాజకీయాలకు అనుగుణంగా పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఓ చారిత్రాత్మక నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపారు. కావున ఖమ్మం నియోజకవర్గంలోని ప్రజలు, పొంగులేటి అభిమానులు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# ముంపు మండలాల సమస్యలను కేంద్రం దృష్టికి తీసుకెళ్తా

**(మొదటి పేజీ తరువాయి..)**

ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రథమ పౌరురాలికి సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి గౌతమ్ పోట్రు, జేసీ, స్థానిక తహసిల్దార్ భగవాన్‌రెడ్డి, తదితరులు పుష్పగుచ్చాలతో స్వాగతం పలికారు. అదేవిధంగా బుధవారం ఉదయంపోలీసులు గవర్నర్‌కు పోలీసు గౌరవ వందనం చేశారు. అనంతరం ఐటీసీ గెస్ట్‌హౌస్ నుండి భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానానికి చేరుకుని రామయ్యను దర్శించుకున్నారు. దేవస్థానానికి చేరుకున్న గవర్నర్ తమిళిసైకు దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవీ, భద్రాచలం ఆర్‌డీవో రత్నకళ్యాణి, దేవస్థాన అధికారులు,అర్చకులు పూర్ణకుంభంతో మేళతాళాలు, మంగళవాయి ద్యాలు, వేదమంత్రాల నడుమ స్వాగతం పలికారు. దేవస్థానం ఆవరణంలోకి చేరుకున్న గవర్నర్ ముందుగా ధ్వజపీఠాన్ని దర్శించుకున్నారు. అనంతరం అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించారు. ఈ సందర్భంగా దేవస్థాన అర్చకులు శ్రీభద్రాచల శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థాన ప్రాశస్త్యాన్ని వివరించారు. అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం దేవస్థాన ప్రాంగణంలోని అనుబంధ ఆలయమైన శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు. దేవస్థానం కార్యనిర్వహణాధికారిణి ఎల్.రమాదేవీ శాలువాతో సత్కరించి శ్రీస్వామి వారి జ్ఞాపికను అందజేసి లడ్డూ ప్రసాదాన్ని, కళ్యాణ తలంబ్రాలను అందజేశారు. దర్శనం అనంతరం గవర్నర్ తమిళిసై శ్రీస్వామి వారి దర్శనార్థమై క్యూలైన్‌లలో బారులు తీరిన భక్తులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఓ ఆసక్తికరమైన సన్నివేశం చోటుచేసుకుంది. ఎండ తీవ్రతతో చెమటలు పట్టి తల్లి ఒడిలో తల్లడిల్లుతున్న చంటి పిల్ల వాడిని చూసి చలించిన గవర్నర్ పిల్లవాడికి పట్టిన చెమటలను తుడిచి తల్లికి ఓదార్పు మాటలు చెప్పుతున్న సన్నివేశానికి ఈ కార్యక్రమంలో పాల్గొన్న అదికారులు, అనధికారులు, భక్తులకు, అందరూ ఆమెలో తల్లిప్రేమను చూశారు. అనంతరం పాత్రికేయులతో మాట్లాడుతూ .. రాష్ట్రంలో, దేశంలో ఉన్న ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాతో ఉండాలని శ్రీరామచంద్రున్ని కోరినట్లు తెలిపారు. అనంతరం భద్రాచలంలోని శ్రీవీరభద్రఫంక్షన్‌లో ఏర్పాటు చేసిన ఆదివాసీలతో గవర్నర్ ముఖాముఖి కార్యక్రమానికి హాజరయ్యారు. ఫంక్షన్‌హాల్‌కు రాగానే ఆదివాసీ మహిళలు వారి సాంప్రదాయ నృత్యాలతో గవర్నర్‌కు ఘనస్వాగతం పలికారు. గిరిజన నృత్యాలకు ఆకర్షితురాలైన గవర్నర్‌వారితో కలిసి నృత్యామాడారు. అనంతరం వేదికపై ఆశీనులయ్యారు. ముందుగా జాతీయ గీతాన్ని ఆలపించి, ఆదివాసీ నాయకులతోను, స్థానిక శాసనసభ్యులు పొదెం వీరయ్యతోను కలిసి జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

**-గవర్నర్ దృష్టికి విలీన మండలాల సమస్యల వెల్లువ**

భద్రాచలంలో గవర్నర్ పర్యటన సందర్భంగా విలీన మండలాలకు చెందిన గిరిజన, గిరిజనేతర నాయకులు విలీన మండలాల సమస్యలపై వినతిపత్రంతో గవర్నర్‌ను కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. ప్రజల అభిప్రాయాలను స్థానిక పరిస్థితులను పరిగణలోకి తీసుకోకుండా ఏకపక్షంగా తీసుకున్న రాష్ట్ర విభజన వలన ముంపు మండలాల ప్రజలము, నిత్యం అనేక సమస్యలతో సతమతమవుతున్నామని, భద్రాచలం డివిజన్ నుండి విడగొట్టిన ముంపు మండలాలైన మేము ఒక జిల్లా కార్యాలయాలనికి వెళ్ళాలంటే సుమారు 450 కిలో మీటర్లు పూర్తి అరణ్య మార్గంలో ప్రయాణం చేయాల్సి వస్తుందని ఒక్కసారి జిల్లా కార్యాలయానికి వెళ్ళి రావాలంటే మూడు రోజులు పడుతుందని, ఇక్కడి ప్రజల మనోభావాలతో సంబంధాలు లేకుండా ఇరు రాష్ట్రాలు మా జీవితాలతో



ఆడుకుంటున్నారని అన్నారు. అదేవిధంగా భద్రాచలం మండలం నుండి ఆంధ్ర ప్రాంతంలోనికి కలుపబడిన 5 పంచాయతీల ప్రజలు అనునిత్యం ఎదుర్కొంటున్న సమస్యలను గవర్నర్ దృష్టికి తీసుకువస్తూ తక్షణమే మా 5 పంచాయతీలను (కన్నాయిగూడెం, పిచుకలపాడు, పురుషోత్తపట్నం, గుండాల మరియు ఎటపాక) ఎటపాక మండలం నుండి భద్రాచలం మండలంలోనికి బదిలీ చేసి మా ప్రాంత ప్రజలకు విభజన వలన కలిగిన నష్టం నుండి ఉపశమనం కల్పించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా భద్రాద్రికొత్తగూడెం జిల్లా కేంద్రంలో అదనపు న్యాయస్థానాన్ని ఏర్పాటు చేయాల్సిందిగా గవర్నర్‌కు కోరారు. అనేక ప్రజలు వివిధ ఫిర్యాదులతో కానీ, న్యాయం కోసం వస్తే ఎక్కువ వాయిదాలు వేస్తున్నారని, దీని ద్వారా సత్వర న్యాయం జరగడం లేదని, కావున అదనపు జిల్లా న్యాయస్థానాన్ని ఏర్పాటు చేయాల్సిందిగా గవర్నర్‌ను కోరారు.

అనంతరం ఎమ్మెల్యే పొదెం వీరయ్య మాట్లాడుతూ .. భద్రాచలం ప్రాంతం కూడా 5 గ్రామపంచాయతీలను కోల్పోయి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుందని, కనీసం భద్రాచలంలో చెత్తను వేయడానికి డంపింగ్‌యార్డ్‌కు కూడా స్థలంలేని దుస్థితి ఏర్పడిందని, ఈ విషయాన్ని అనేక పర్యాయాలు శాసనసభ సమావేశాల్లో ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళినా, అనేక సార్లు వినతిపత్రాలు సమర్పించిన సమస్యను పరిష్కరించలేదని అన్నారు. కావున ఆంధ్రలో విలీనమైన 5 గ్రామపంచాయతీలను తెలంగాణలో కలిసి ఇక్కడి ప్రజల బాధలను అర్ధం చేసుకోవాలని ప్రజల తరుపున కోరుతున్నారని పేర్కొన్నారు. అదేవిధంగా ఏజెన్సీ ప్రాంతమైన భద్రాచలంలో గిరిజన ఉద్యోగ డ్రైవ్ నిర్వహించాలని, జీవో నెంబర్ 3ను ఎత్తి వేశారని, తిరిగి పునఃరుద్ధరణ చేయాలని, ప్రత్యేక చట్టం చేయాలని కోరారు. భద్రాచలంలో ఏరియా ఆసుపత్రికి ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌ఘడ్, ఒడిస్సా రాష్ట్రాల నుండి అనేక ఆదివాసీలు వివిధ వ్యాధుల గురై వస్తుంటారని, అలాంటి ప్రధాన మైన ఆసుపత్రిలో సరిపడా వైద్యులు కానీ పారామెడికల్ సిబ్బంది లేరని గవర్నర్‌కు తెలియజేశారు. గోదావరి వరదల వలన ఇక్కడ ముంపుకు గురయ్యే ప్రాంతాల ప్రజల సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కోరారు. ఆదివాసీలు అటవీ భూములలో అనేక సంవత్సరాలుగా పోడు చేసుకుని జీవనం సాగిస్తున్నారని, అటువంటి ఆదివాసీలను బాధలు పెట్టకుండా అందరికి పోడు పట్టాలు పంపిణీ చేయాలని కోరారు. గిరిజనుల, ఆదివాసీల నాయకుల, ఎమ్మెల్యే పొదెం వీరయ్యల ఆవేదన విన్న గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ మాట్లాడుతూ ..

**-నేటికి భద్రాద్రి ఎదుర్కొంటున్న విభజన సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తా..**

మీ బాధలన్ని వింటుంటే నాకు చాలా బాధకలిగిందని, ఆంధ్రా రాష్ట్రంలో విలీనం అయిన ఐదు గ్రామపంచాయతీలు కన్నాయిగూడెం, పిచుకలపాడు, పురుషోత్నపట్నం, గుండాల మరియు ఎటపాక గ్రామాల ప్రజలు పడుతున్న ఇబ్బందులను అర్ధం చేసుకున్నానని అన్నారు. తెలంగాణలో కలిపేందుకు సమస్యను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్ళి లిఖితపూర్వకంగా వినతిపత్రం సమర్పించి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తెలంగాణకు సరిహద్దున ఉన్న రాష్ట్ర ప్రజలకు వైద్య సేలు అందించటలో భద్రాచలం ఏరియా ఆసుపత్రి ప్రధానమైనదని, డాక్టర్‌లు, పారామెడికల్ సిబ్బంది పోస్టులు ఖాళీగా ఉన్నాయని, భద్రాచలం శాసనసభ్యులు భర్తీకి చర్యలు తీసుకోవాలని కోరారని, వారి కోరిక మేరకు భర్తీ చేయు విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. మీ సమస్యలు తెలుసుకోవడానికి ఇక్కడకు పంపినందుకు దేవుడికి ధన్యవాదాలు తెలిపారు. ఆదివాసీల ఆరోగ్య పరిరక్షణ చర్యల్లో రెడ్‌క్రాస్ ద్వారా సేవలు అందిస్తామని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీల అభివృద్ధికి ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాయని, అయినప్పటికి ఆదివాసీల జీవితాల్లో ఆశించిన స్థాయిలో మార్పులు రాకపోవడానికి గల కారణపై అన్వేషణ చేస్తామని అన్నారు. ఆదివాసీల జీవితాల్లో అసమానతల గొలుసులు తెంచడానికి, సమాన అవకాశాలు కల్పన కోసం ప్రతి ఆదివాసీ కృషి చేయాలని సూచించారు. ఆదివాసీలు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలని, వారి జీవితాల్లో మార్పులు రావాలని, అభివృద్ధి చెందాలని, వారి జీవితాల్లో చిరునవ్వులు విరబూయాలని, మీ అభివృద్ధిలో నేను ఒకరిగా ఉంటానని అన్నారు. ఆదివాసీల సమస్య పరిష్కారం కోసం చక్కటి కార్యక్రమం ఏర్పాటు చేశారని నిర్వాహకులను అభినందించారు. తెలుగులో ప్రసంగం ప్రారంభించిన గవర్నర్ ముందుగా నేను తమిళనాడు ఆడబిడ్డనని, తెలంగాణకు అక్కనని చెప్పారు.

అనంతరం రెడ్‌క్రాస్ సభ్యుల జిల్లా సర్వసభ్య సమావేశంలో గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ పాల్గొన్నారు. ముందుగా క్షయ వ్యాధి గ్రస్తులకు మెడికల్ కిట్‌లను అందజేశారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ .. ఆదివాసీలు సామాజికంగా, ఆర్ధికంగా విద్యాపరంగా అభివృద్ధిని సాధించడానికి అందరం కలిసి పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఆదివాసీల అభివృద్ధికి తన వంతుగా బైక్ అంబులెన్స్‌లు, విద్యుత్ ఆటోలు ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని చెప్పారు. ఆదివాసీల పిల్లల విద్యాభివృద్ధికి అదనపు తరగతి గదులు, అంగన్‌వాడీ కేంద్రాలు నిర్మించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఆదివాసీల ఆర్ధిక ఆరోగ్య పరిరక్షణ చర్యల్లో భాగంగా గిరిరాజా కోళ్ళు, చిరుధాన్యాలతో కూడిన ఆహారం అందించుటలో పాలు పంచుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఆరోగ్య పరిరక్షణ చర్యలు గురించి ప్రస్తావిస్తూ ఒక గవర్నర్‌గా, డాక్టర్‌గా సేవలు సంతృప్తి నిచ్చాయని తెలిపారు. అనీమియా, మలేరియా, మాల్ న్యూట్రిషన్‌ల భారి నుండి ప్రజలను కాపాడేందుకు మెడికల్ క్యాంపులు నిర్వహించాలని రెడ్‌క్రాస్ బృందానికి సూచించారు. ఏజెన్సీ ప్రాంతంలో రెడ్ క్రాస్ సంస్థ అందిస్తున్న సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ ప్రాంత ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక శ్రద్ధ చూపుతానని ఆమె పేర్కొన్నారు. భద్రాచలం ఏరియా ఆసుపత్రి 250 పథకాలు కలదని, ఈ ఆసుపత్రిను సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌గా అభివృద్ధి పరచాలని, దాని వలన వ్యాధిగ్రస్తులందరికి మెరుగైన వైద్య సేవలను అందేవిధంగా కృషి చేస్తామని తెలిపారు. అనంతరం ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ భద్రాద్రికొత్తగూడెం జిల్లా కన్వీనర్ డాక్టర్ ఎస్.ఎల్.కాంతారావు మాట్లాడుతూ .. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ తరుపున 6వేల మంది గోదావరి వరద బాధితులకు సహాయం అందించామని, 500ల మంది చూపు తక్కువ ఉన్న వారికి కంటి ఆపరేషన్‌లు చేయించామని, రక్తదానం శిభిరాలు, గిరిజన ఆరోగ్య శిభిరాలు నిర్వహించామని, మారుమూల ఆదివాసీ గ్రామాలైన పూసుకుంట, గోగులపూడి గ్రామాలను దత్తత తీసుకుని ఆరోగ్య సేవలు అందించామని తెలిపారు. కార్యక్రమం అనంతరం జరిగిన భోజన కార్యక్రమంలో ఆదివాసీలందరికి గవర్నర్ తమిళిసైసౌందరరాజన్ తన చేతులమీదుగా భోజనాన్ని వడ్డించారు. అనంతరం ఆమె కూడా వారితో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ ప్రైవేటు కార్యదర్శి భవాని శంకర్, భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షులు దురిశెట్టి అనుదీప్, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డీఆర్‌డీవో మధుసూదన్‌రాజు, ఉద్యాన అధికారి జినుగు మరియన్న, సహాకార అధికారి వెంకటేశ్వర్లు, ఇంటర్మీడియట్ అధికారి సులోచనారాణి, గిరిజన సంక్షేమ శాఖ డీడీ రమాదేవీ, మైనార్టీ సంక్షేమ అధికారి సంజీవరావు, ఏపీవో జనరల్ డేవిడ్‌రాజ్, ఆర్డీవో రత్నకళ్యాణి,ఇండియర్ రెడ్‌క్రాస్ సంస్థ రాష్ట్ర పాలకమండలి ఈ.వీ.శ్రీనివాసరావు, రెడ్‌క్రాస్ బృందం, వైద్యులు, డా.తెల్లం వెంకట్రావు, ఆదివాసీ సంఘాల నాయకులు, గిరిజన ప్రజలు పాల్గొన్నారు.

# బడాబాబుల బహుళ అంతస్తులు

**(మొదటి పేజీ తరువాయి..)**

కేవలం నాలుగు గదులు, లేదా రెండు గదులు, కనీసం ఒక గది నిర్మించుకోవాలంటేనే అన్ని రకాల అనుమతులు కావాలని రోజుల తరబడి తిప్పించుకునే అధికారులు ఇలా దర్జాగా బహుళ అంతస్తులు కడుతున్నా ఎందుకు నోరు మెదపడం లేదంటూ ప్రజలు ఆరోపిస్తున్నారు. అది వ్యవసాయ భూమి అయినా సరే దాన్ని ల్యాండ్ కన్వర్షన్ కింద పెట్టుకొని వ్యాపారం చేసుకుంటున్నారు. ఇదంతా అధికారులకు తెలిసినా ఏమీ చేయరు... అదే పేదోడు ఇల్లు కట్టుకోవాలని అడిగితే మాత్రం ఎక్కడ లేని రూల్స్ గుర్తుకొస్తాయి. డబ్బులున్నోళ్లకు అధికారులు వంగి మరి సలాం కొడతారనే దానికి ఇదే నిలువెత్తు నిదర్శనంగా చెప్పవచ్చు.

**- షరతులు పక్కన పెట్టి నిర్మాణాలు**

కొత్తగూడెం మున్సిపాలిటీలో సరికొత్త అక్రమ కట్టడాలు వెలుగులోకి వస్తున్నాయి. బడా అంతస్తుల పేరుతో వ్యవసాయ భూములు భారీ అంతస్తు నిర్మాణాలు చేపట్టారు కొందరు ప్రబుద్ధులు. అంతస్తులపైనే కాకుండా భూమిపై కూడా సంపాదన సంపాదించాలని ఆశతో వ్యవసాయ భూములను ల్యాండ్ కన్వర్షన్ చేశామని చెప్పకుంటూ ఆ వ్యవసాయ భూముల్లో భారీ అంతస్తుల నిర్మాణాలు చేపట్టారు. కాగా లోతుగా పరిశీలిస్తే ఆ భూములు వ్యవసాయ భూములుగా పేరు ఉంది. నేటికీ ఆ భూములపై రైతుబంధు అందుతూనే ఉంది. వాటి సర్వే నంబర్లు 169 (1.29 ఎకరాలు), 174లో (0.14 గుంటలు), 176లో (0.15 గుంటలు), 177లో (0.39 గుంటలు), సర్వే నంబర్లలో మొత్తం 3 ఎకరాల 17 గుంటల భూమిని అగ్రికల్చరల్ ల్యాండ్ కన్వర్షన్ 25.2.2013 నాడు సంబంధిత ఆర్డీవో ద్వారా ధరఖాస్తు నమోదు చేసుకొని ఆర్డర్స్ పొందామని సంబంధిత ల్యాండ్ ఓనర్ తెలిపారు. కానీ రికార్డుల పరంగా చూస్తే అది ఇప్పటికీ వ్యవసాయ భూమిగానే ఉండటం గమనార్హం.

**- నిర్మాణాలు చేపట్టిన భూములకు రైతుబంధు**

ప్రస్తుతం ల్యాండ్ కన్వర్షన్ అయిందని చెప్తున్న వ్యవసాయ భూమిలో దర్జాగా బహుళ అంతస్తుల నిర్మాణాలు చేపడుతున్నారు. అయితే సదరు భూమికి సంబంధించిన రికార్డులన్నీ వ్యవసాయ భూమిగానే ఉంది. దీంతో సదరు భూమికి రైతుబంధు వస్తూనే ఉంది. అయినా ఈ చిన్న లాజిక్ కూడా అధికారులకు అర్ధం కావడం లేదా... కన్వర్షన్ అయితే ఎలా రైతుబంధు వస్తుందని, రైతుబంధు పడుతున్న విషయం ఆన్‌లైన్‌లో చూపిస్తుంటే అధికారులు ఎందుకు యాక్షన్ తీసుకోవడం లేదంటూ ప్రజలు ఆరోపిస్తున్నారు. అధికారుల తీరును ఎండగడుతున్నారు. వ్యవసాయ భూమి అని రైతుబంధు వచ్చినప్పుడు వెంటనే అధికారులు రంగంలోకి దిగి ఆ ఆధారాలతో ఎందుకు నిర్మాణాలు ఆపడం లేదంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అంటే డబ్బులుంటే వారికి చట్టాలు వర్తించవా... డబ్బులు పడేస్తే అధికారులు మారు మాట్లాడకుండా మౌనం వహిస్తారా అంటూ ప్రజలు పలురకాలుగా అధికారుల తీరును ఎండగడుతున్నారు.

**- షరతులు పక్కన పెట్టి నిర్మాణాలు**

ఇదేదో మారుమూల ప్రాంతంలో ఉందా అనుకుంటే అది కూడా కాదు... ఎవరికి తెలియకుండా గుట్టుచప్పుడు కాకుండా నిర్మాణాలు చేస్తున్నారా అంటే అది అస్సలే కాదు. నిర్మాణాలు జరుగుతున్న చోట సదరు కంపెనీ ఎస్‌కేటీ అని పెద్ద పెద్ద ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి బోర్డులు, హోర్డింగ్‌లతో వినూత్న రీతిలో ప్రచారం చేస్తున్నారు. ఇదంతా చూసినా అధికారులకు ఎందుకు అనుమానం కలగడం లేదు. సదరు కంపెనీ యజమానులు భారీగానే ముడుపులు ఇచ్చి ఉంటారు... అందుకే వారు కూడా ఏమీ చేయడం లేదనే సందేహాలు కలుగుతున్నాయి. ప్రభుత్వ సర్వే నంబర్ల ప్రకారం ఈ భూమి మొత్తం వ్యవసాయ భూమిగానే రికార్డుల్లో ఉంది. అందుకు సంబంధించి రైతుబంధు కూడా వస్తుంది. అలాంటప్పుడు బహుళ అంతస్తుల నిర్మాణానికి ఎలా అనుమతులు ఇచ్చారు... అంటే అనధికారంగానే దర్జాగా ఈ నిర్మాణాలు చేస్తున్నారనే విషయం అవగతమవుతోంది. జిల్లా కలెక్టర్, రెవెన్యూ అధికారులు జిల్లాలో జరుగుతున్న ఇలాంటి అక్రమ కట్టడాలపై దృష్టి సారించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, ఎలాంటి పత్రాలు లేని వాటిని కూల్చివేయించాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

**- ఆధారాలను పరిశీలిస్తాము : మున్సిపల్ కమిషనర్ రఘు**

ల్యాండ్ కన్షన్ అనేది రెవెన్యూ శాఖకు సంబంధించింది. ఆ భూమికి సంబంధిచి ఆధారాలను పరిశీలిస్తాము. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చూస్తే ఊరుకునేదే లేదు. ఉన్నతాధికారులకు తెలియజేసి వారి సూచనలను పాటిస్తాం.

**- ఎలాంటి ఫిర్యాదులు రాలేదు : ఆర్డీవో కనకం స్వర్ణలత**

కన్వర్షన్ లేకుండా ఎలాంటి నిర్మాణాలు చేయవద్దు. అలా చేస్తే తప్పకుండా యాక్షన్ తీసుకుంటాం. ఇప్పటి వరకు ఎలాంటి ఫిర్యాదులు రాలేదు. కన్వర్షన్ అయితే రైతుబంధు రావొద్దు. కన్వర్షన్ కాకపోతే అది వ్యవసాయ భూమి కిందకే వస్తుంది. ఇప్పుడు ఎలాంటి వ్యవసాయం జరగడం లేదు. కన్వర్షన్ లేదు, కానీ రైతుబంధు వస్తుంది. పట్టా భూములను కన్వర్షన్ అయిందని చెప్పడం సరికాదు. ఎవరైనా ఫిర్యాదు చేస్తే తప్పకుండా విచారణ చేస్తాం. కలెక్టర్ గారి ఆదేశాల మేరకు చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది. నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి నిర్మాణాలు చేసినా ఊరుకోం.

**- రైతుబంధు వస్తుంది : కోనేరు నాగేశ్వరరావు, ల్యాండ్ ఓనర్**

నా వ్యవసాయ భూమిని డెవలప్‌మెంట్‌కు ఇచ్చుకున్నాను. ఇప్పటికీ నాకు రైతుబంధు వస్తోంది. అయితే నా భూమిని డెవలప్‌మెంట్‌కు ఇచ్చానని, నాకు రైతుబంధు రాకుండా చేయమని రెండు మూడుసార్లు రెవెన్యూ అధికారులకు ధరఖాస్తులు కూడా చేశాను. అయినా నా పేరు మీద రైతుబంధు వస్తోంది. అధికారులకు చెప్పినా మార్చడం లేదు. కన్వర్షన్ అయిన భూమికి రైతుబంధు రాకుండా చేయమని చెప్పినా ఎవరు పట్టించుకోవడం లేదు.

**- ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం : తహసీల్దార్**

ల్యాండ్ కన్వర్షన్ అయిన భూమికి రైతుబంధు ఎలా వస్తుందనే విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం. వారి ధరఖాస్తులను పరిశీలించి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటాం.

## మత్తులో ఆత్మహత్య

**టేకులపల్లి, ప్రభాతవార్త:** మానవ జీవితం మనుగడకు తమ అలావాట్లు ఎంతో ప్రాముఖ్యతను చెకుర్చుతాయి. మానవ జీవితం మంచి చేడులకు తమ అలవాట్లు ఉతమిస్తాయి. ఆటువంటి సంఘటనే టేకులపల్లి మండలం స్టేషన్ తడికలపూడిలోని తావుర్యాతండా పంచాయితీలో చోటు చేసుకుంది. స్థానికులు,బంధువుల కథనం ప్రకారం ధరావత్ లక్ష్మణ్ (28) మద్యం మత్తులో నిత్యం పనిచేస్తుంటాడు. కుటుంబ బాధ్యతలు మరిచి తమ ఆరోగ్య బాధ్యతలను వెరసి నిత్యం తిరుగుతుండే లక్ష్మణ్ సోమవారం సాయంత్రం మధ్యం తాగి ఊరిలోని పాడు బడ్డ వావి వైపు వెళ్లి బావిలో పడి మృతి చెందాడు. రెండు రోజుల తర్వాత బావి నుండి దుర్గంధం రావడాన్ని గమనించిన స్థానికులు బావిని పరిశీలించగా మృతదేహం ఉన్నట్టు అనిపించింది. దాన్ని స్థానికులు టేకులపల్లి పోలీసులకు సమాచారం ఇవ్వగా మంగళవారం సాయంత్రం బావి దగ్గరకు వెళ్లిన పోలీసులు విషయాన్ని పరిశీలించగా బావిలో ఉన్న మృతదేహం మానవ మృతదేహమా.. లేక పశు కళేబరమా.. అనే సందిగ్గత చేరుకుంది. దీంతో స్థానికుల అనుమానల నివృత్తికి టేకులపల్లి ఎస్సై రమణారెడ్డి తన శక్తి వంచనకు తగ్గకుండా కృషి చేశారు.

**ఆత్మహత్యనే జరిగి ఉండవచ్చు..**

తడికలపూడిలో మృతి చెందిన ధరావత్ లక్ష్మణ్ ఆత్మహత్యనే చేసుకొని ఉండవచ్చునని టేకులపల్లి ఎస్సై రమణారెడ్డి అనుమానం వ్యక్తం చేశారు. తడికలపూడి నేలకొన్నప్పటికి బావిసమీపంలో చెట్ల పొదలను అన్ని తోలగించి బావిలో ఉన్న మృతదేహాన్ని వెలికి తీసేందుకు ఎస్సై తన శక్తి వంచన లేకుండా కృషి చేశారు. ఎస్సై కృషి ఫలితంగానే బుధవారం సాయంత్రం వరకు బావిలో ఉన్నది కళేభరం కాదు. స్థానికుడు ధరావత్ లక్ష్మణ్ మృతదేహంగా గుర్తించారు. చనిపోయి రోజులు గడవడంతో మృతదేహం కుళ్లిపోయిన స్థితిలో ఉండగా దానిని బయటకు తీసేందుకు



గ్రామంలో పాడ బడ్డ బావి నుండి దుర్గంధం వస్తుందని స్థానికులు ఇచ్చిన సమావారం మేరకు సంఘటన స్థలంకు చేరుకున్న ఎస్సై బావిలో ఉన్నది మానవ మృతదేహామా.. వశు కళేబరమా.. గుర్తించేందుకు కొంత సందిగ్దత



స్థానికులతో కలసి ఆయన పనిచేసి మృతదేహాన్ని బయటకు తీశారు. అనంతరం పోస్టు మార్టం నిమిత్తం తరలించి సంఘటనపై మృతుని తల్లిదండ్రుల ఇసానతరి పిర్యాదు మేరకు ఆత్మహత్యగా కేసు నమోదు చేశారు.

# పట్టపగలే పలు ఇండ్లలో చోరీ

**చెన్నారావుపేట, మే 17, ప్రభాతవార్త:** దొంగలు పట్టపగలే పలువురు ఇండ్లలోకి చొరబడిన సంఘటన మండల కేంద్రం చెన్నారావుపేటలో నెలకొంది. బాధిత కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. చెన్నారావుపేట గ్రామ ఉప్పరపల్లి రోడ్డులో ఉన్నటువంటి వజ్జంతి సారంగం కుటుంబ సభ్యులు మంగళవారం దైవదర్శనం వెళ్లారన్నారు. రాత్రి ఇంటికి వచ్చే సరికే ఇంటి తలుపులు తెరిచి ఉన్నాయన్నారు. ఇంట్లోకి చొరబడిన గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లో నగదు రూపాయలు 20వేలతో పాటు 30 కిలోల బియ్యం ఎత్తుకెళ్లారన్నారు. సమీపంలో ఉన్నటువంటి బొంత సురేష్ కిరాణం షాపు ఇంటిలో పట్టపగలే చోరికి పాల్పడ్డారన్నారు. శుభకార్యం నిమిత్తం కుటుంబ సభ్యులు వెళ్లగా వచ్చే సరికే తలుపులు తెరిచి ఉన్నాయన్నారు. ఇంట్లో ఉన్న నగదు రూపాయలు 7వేలతో పాటు అరతులం బంగారు వస్తువులు పోయాయన్నారు. కాగా మండల కార్యాలయం సమీపంలో ఉన్నటువంటి పబ్బతి అరుణ ఇటీవలే తీర్థయాత్రలకు వెళ్లిందరన్నారు. మంగళవారం రాత్రి ఇంటికి రాగానే తలుపులు తెరిచి ఉన్నాయన్నారు. ఇంట్లో ఉన్న బీరువా సైతం పగలగొట్టారన్నారు. ఇంట్లో కొన్ని వస్తువులు ఎత్తుకెళ్లారన్నారు. కాగా జరిగిన ఘటనపై బాధితులు పోలీసులను ఆశ్రయించి తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు.

## ఎండల తీవ్రత నేపథ్యంలో మంచినీటి ట్యాంకుల ఏర్పాటు

**ఎర్రుపాలెం ప్రభాతవార్త :** ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున ప్రజలు ఎండల బారిన పడకుండా ఉండుటకుగాను తహసిల్దార్ తిరుమలచారి ఆదేశాల మేరకు ఎర్రుపాలెం కేంద్రంలో గ్రామసర్పంచ్ మొగిలి అప్పారావు ఆధ్వర్యంలో మంచి నీళ్ళ ట్యాంక్‌లు ఏర్పాటు చేశారు. అదేవిధంగా ప్రజలు ఎక్కువగా నిలిచి ఉండే ప్రాంతాలలో రోడ్ల వెంట నీళ్ల ట్యాంకర్‌తో నీరు చల్లి కొంత వరక ఎండ తీవ్రత నుండి ఉపశమనం కలిగించారు. ఇదే విధంగా ఈ వేసవికాలం పొడవునా ఈ సేవలు కొనసాగుతాయని తెలియజేశారు. నేటి నుండి



అవసరమైన వారికి ఓఆర్ఎస్ ప్యాకెట్లు కూడా అందించడం జరుగుతుందని, మండలంలోని ప్రజలు ఎండత తీవ్రత ఎక్కువగా ఉన్నందున అత్యవసర పనులకు మాత్రమే బయటకు



రావాలని, అనవసరమైన పనులకు బయట తిరగవద్దని తహసిలార్ చారి, ఎంపీడీఓ శ్రీనివాసరావు సూచించారు.

## నేడు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని రాక



**బోనకల్ ప్రభాతవార్త:** జూన్ 4న జరిగే ప్రజాగర్జన బహిరంగ సభ జయప్రదం చేయడంలో భాగంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు మండలంలోని ముష్టికుంట్ల, బ్రాహ్మణపల్లి, కలకోట, రాయన్నపేట, మోటమర్రి గ్రామాలలో నేడు పర్యటించనున్నారని సిపిఐ మండల కార్యదర్శి యంగ ఆనందరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి పకాలు అన్ని కలిసి బిజెపిని గద్దె దించేందుకు, రాబోయే ఎన్నికల్లో నిర్ణయాత్మక పాత్ర పోషించేందుకు, ప్రజాగర్జన ముగింపు సభను లక్ష మందితో కొత్తగూడెం జూన్ 4న నిర్వహిస్తున్నామన్నారు. ఈ పర్యటనలో కూనంనేనితో పాటు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంతరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు తూము రోషన్‌కుమార్‌లు పాల్గొననున్నారు. కావునా పార్టీ సభ్యులు సానుభూతి పరులు అధిక సంఖ్యలో హాజరై పర్యటనను జయప్రదం చేయాలని కోరారు.

## తడిచిన ధాన్యాన్ని ప్రభుత్వం
# కొనుగోలు చేయాలి

**మరిపెడ, మే17, ప్రభాతవార్త:** రైతులు ఎండనకా.. వాననకా.. ఆరుగాలం కష్టపడి పండించిన పంటలు అకాల వర్షంతో తడిసిన వరి ధాన్యాన్ని పూర్తిస్థాయిలో ప్రభుత్వమే కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. బుధవారం మండలంలోని అబ్బాయిపాలెం గ్రామంలో సొసైటి ఆధ్వర్యంలో చేపట్టిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని కాంటా వేసి లారీలలో తరలించకపోవడంతో ఆందోళనకు గురైన రైతులు ప్రధాన రహదారిపై ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సొంత వాహనాల్లో మిల్లుకు తీసుకెళ్తే 10కెజిల కటింగ్ పేరుతో దోపిడి చేస్తున్నారన్నారు. జాతీయ రహదారిపై ముళ్లకంచలు వేసి రోడ్డు దిగ్బంధం చేసిన స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సిఎం డౌన్‌డౌన్ అంటూ నినాదాలు చేశారు. వరి ధాన్యానికి నిప్పు పెట్టి నిరసన వ్యక్తం చేవారు. భారీగా వాహనాలు నిలిచిపోవడంతో పోలీసులు వచ్చి రైతులకు సర్దిచెప్పి ముళ్లకంపలను తొలగించి రోడ్డు క్లియర్ చేశారు. అధికారులతో మాట్లాడి న్యాయం చేస్తామని పోలీసులు చెప్పడంతో ఆందోళన విరమించారు.

## నేరాలు-దారుణాలు

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**కల్లూరు, మే 17, ప్రభాతవార్త:**



కల్లూరు మండల పరిధిలోని బోడిమెల్ల గ్రామం మూల మలుపు వద్ద బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతిచెందాడు. పోలీస్‌లు తెలిపిన వివరాల ప్రకారం.. వియం. బంజర్ గ్రామానికి చెందిన కనకాచారి, కొణిజర్లకు చెందిన గఫార్‌లు ఇరువురు పాల్వంచలోని ఒక హోటల్‌లో కొన్ని సంవత్సరాల నుండి జీవనం కోసం వెళ్ళి అక్కడే ఉంటున్నారు. బుధవారం గఫార్ కుమార్తె గ్రామమైన కల్లూరు మండలం ఎర్రబోయినపల్లిలో మామిడికాయల కొరకు ద్విచక్ర వాహనంపై వీరు వెళుతుండగా, బోడిమెల్ల వద్ద మూలమలుపులో ద్విచక్ర వాహనం అదుపు తప్పి పడిపోయారు. ఈ ప్రమాదంలో ముందు కూర్చున్న నందిగామ కనకాచారి (28) అక్కడికక్కడే మృతిచెందాడు. గఫార్‌కు తీవ్ర గాయాలు కావడంతో వైద్యం పొందుతున్నాడు. భార్య శైలజ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రఘు తెలిపారు.

## జేవీఆర్ ఓసీ సీహెచ్‌పీని సందర్శించిన సింగరేణి డైరెక్టర్



**సత్తుపల్లి, మే 17, ప్రభాతవార్త:** సత్తుపల్లి జలగం వెంగళరావు ఓపెన్ కాస్టుగనిలో, కిష్టారం సమీపం వద్ద సమంతా కంపెనీచే ఏర్పాటు చేసిన కోర హ్యాండ్లింగ్ ప్లాంట్ (సీహెచ్‌పి)ని సింగరేణి డైరెక్టర్ ( ఇ అండ్ ఎం) సత్యనారాయణ, అడ్వైజర్ మైనింగ్ డిఎన్. ప్రసాద్, కొత్తగూడెం సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ జక్కం రమేష్‌లు బుధవారం సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీహెచ్‌పి ద్వారా రోజు ర్యాష్ ద్వారా పంపాల్సిన బొగ్గును ప్రైమరీ సెకండరీ పద్ధతి ప్రకారం నడపాలని, షెడ్యూల్ ప్రకారం చేయాల్సి న మెయింటనెన్స్ తప్పనిసరిగా చేయాలని డైరెక్టర్ సత్యనారాయణ అధికారులకు సూచించారు. సిహెచ్‌పి నందు ఎక్కడ డెస్ట్ కనిపించకుండా తగిన చర్యలు తీసుకోవాలని, చుట్టుపక్కల గ్రామాలలో ఉంటున్న వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా సీహెచ్‌పిని నడపాలని సూచించారు. అలాగే వీరికి ఎలాంటి దెబ్బలు తగలకుండా రక్షణతో కూడిన పనులు చేపట్టాలని సింగరేణి డైరెక్టర్ ( ఇ అండ్ ఎం) సత్యనారాయణ, అడ్వైజర్ మైనింగ్ డిఎన్. ప్రసాద్, జీఎం జక్కం రమేష్‌లు అధికారులకు సూచించారు.

## బొట్లయ్యచారికి సన్మానం



**మహబూబాబాద్, మే17, ప్రభాతవార్త:** మున్సిపాలిటీ కేంద్రంలోని బ్రహ్మంగారి ఆలయానికి వచ్చిన వీరబ్రహ్మేంద్రస్వామి కుమార్తె వీరనారాయణమ్మ సంతతికి చెందిన ముని మనువడు బ్రహ్మశ్రీ వీరం బోట్లయ్యచారిని దేవాలయ ట్రస్ట్ చైర్మన్ పమ్మి సనాతనచారి అనురాధ, ప్రధాన కార్యదర్శి తాడూరి మాధవాచారి, గీతాదేవి దంపతులు, కోశాధికారి మొత్కూరి శంకర్, ఉపాధ్యక్షులు సోమయ్య, సహాయ కార్యదర్శి అరెండుల వెంకటేశ్వర్లు, పమ్మి ధనుంజయాచారిలు ఘనంగా సన్మానించారు.




# మణుగూరులో అక్రమ నిర్మాణాలు తొలగింపు

*మణుగూరు క్రైమ్,మే 18 (ప్రభాతవార్త):* భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండల కేంద్రంలోని బుధవారం ఇరిగేషన్ శాఖ, మున్సి పాలిటీ అధికారులు, రెవిన్యూ అధికారులు కలిసి అక్రమ కట్టడాలను తొలగింపు కార్యక్రమం చేపట్టారు. బుధవారం మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని సాయిబాబా గుడి ఎదురుగా ఉన్న సర్వే నంబర్ 138లో ఉన్న 27గుంటల ప్రభుత్వ భూమిని అక్రమంగా కబ్జా చేసి నిర్మాణ ం చేస్తున్నారనే సమాచారంతో





మున్సి పాలిటీ అధికారులు కమీషనర్, ఉమా మహేశ్వరరావు, సిబ్బంది అక్రమంగా నిర్మాణం చేపట్టిన నిర్మాణాలను తొలగించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రభుత్వ భూమిలో అక్రమ కట్టడాలు నిర్మిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

మ ణి కం ం ఠ న గ ర్ చెరువు అలుగు పై అక్రమ కట్టడం తొలగింపు: అదేవిధంగా మణుగూరు మణికంఠ నగర్ చెరువు అలుగుపై అక్రమంగా నిర్మాణం జరుగు తుందని తెలుసుకున్న ఇరిగేషన్ శాఖ అధికారులు డిఈ .నాగమల్లేష్, తహశీల్దార్ నాగరాజు కబ్జా చేసిన స్థలాని పరిశీలించి అక్రమంగా నిర్మాణం జరుగుతున్న నిర్మాణాన్ని కూల్చివేశారు. వెంటనే స్థలాని ఖాళీ చేయకపోతే సాబాగ్రి మొత్తం సీజ్ చేయడం జరుగుతుందన్నారు.

## పారిశుధ్యంపై స్పెషల్ డ్రైవ్

**-ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా పంచాయతీ అధికారి శ్రీలక్ష్మీ రమాకాంత్**

*మణుగూరు రూరల్,మే 18 (ప్రభాతవార్త):*



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలోని విప్పల సింగారం,బుగ్గ గ్రామ పంచాయితీలను జిల్లా పంచాయితీ అధికారి శ్రీలక్ష్మీ రమాకాంత్ బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. శానిటేషన్‌పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. వర్షాకాలం సమీపించే ముందుగా ఎలాంటి అంటు వ్యాధులు ప్రభలకుండా ప్రజల ఆరోగ్య పరిరక్షణకు స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ చేపట్టాలని సూచించారు. శానిటేషన్‌లో భాగంగా డంపింగ్ యార్డ్స్,నర్సరీలు పరిశీలించారు. నర్సరీలో మొక్కలు ఎండ బారిన పడకుండగా చర్యలు తీసుకోవాలన్నారు. మురుగు నీరు నిల్వ ఉండకుండా అన్ని రకాల పారిశుద్ధ్య చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామ పంచాయితీలోని ప్రతి ఇల్లు శుక్రవారం డ్రై డేగా పాటించేలా అవగాహన కల్పించాలని కోరారు. ఈ స్పెషల్ డ్రైవ్‌లో విప్పల సింగారం,బుగ్గ పంచాయితీల సర్పంచ్‌లు, పాల్వంచ ఈశ్వరమ్మ,రామకృష్ణ,ఎంపివో పి. వెంకటేశ్వర్లు,కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ విజేతలకు బహుమతులు ప్రధానం

*మణుగూరు, ప్రభాతవార్త, మే 17:*



మణుగూరు జడ్పీ కో-ఎడ్యూకేషన్ హై స్కూల్ ఆవరణం నందు బుధవారం సీఎం కప్ 2023 విజేతలకు మెరిట్ సర్టిఫికేట్‌లతోపాటు బహుమతులను అందజేశారు. మణుగూరు ఎంపీడీవో అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, తహసీల్దార్ కె.నాగరాజు, ఎంపీవో పి.వెంకటేశ్వరరావు, ఎంఈవో వీరస్వామిల చేతుల మీదుగా బహుమతులు, సర్టిఫికేట్లు విజేతలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు ఎస్‌కే జావీద్‌పాషా, సర్పంచ్‌లు బచ్చల భారతి, కొమురం జంపేశ్వరి, బొగ్గం రజిత, ఏనిక ప్రసాద్, తాటి రామకృష్ణ, కారం ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ జోగినపల్లి సంతోష్‌ను కలిసిన బీఆర్‌ఎస్వీ నేత రాజు

*మణుగూరు, ప్రభాతవార్త, మే 17:*



హరితోద్యమ స్ఫూర్తి దాత, గ్రీన్ ఛాలెంజ్ రూపకర్త ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్‌ను బుధవారం బీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి ఎన్ఎన్ రాజు కలిసి బీఆర్ఎస్వీ కార్యకలాపాల పురోగతి వివరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాళ్లపల్లి రాహుల్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు ఆరోగ్య సూత్రాలు పాటించాలి

**-మణుగూరు ఏరియా సింగరేణి వైద్యులు డాక్టర్ పి.శేషగిరిరావు**

*మణుగూరు, ప్రభాతవార్త, మే 17:*



అత్యధిక ఉష్ణోగ్రతల నేపథ్యంలో ప్రతి ఒక్క కార్మికుడు ఆరోగ్య సూత్రాలు తప్పనిసరిగా పాటించాలని మణుగూరు ఏరియా సింగరేణి వైద్యులు డాక్టర్ పి.శేషగిరిరావు అన్నారు. ఆయన బుధవారం మణుగూరు ఏరియా పీకేఓసీ-2 నందు పీకేఓసీ రక్షణ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన వేసవి నేపథ్యం, కార్మికుల ఆరోగ్య సూత్రాలు అనే అంశంపై కార్మికులకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్న నేపథ్యంలో శరీరం తట్టుకునేలా ప్రతి కార్మికుడు శుభ్రమైన నీరు, చల్లని మజ్జిగ తాగాలన్నారు. మద్యానికి దూరంగా ఉండాలని, మాంసహారం, ఆయిల్ ఫుడ్‌కు దూరంగా ఉండాలని, ఆహార నియమాలు పాటించాలన్నారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని, వడదెబ్బ తగిన వెంటనే ఎలాంటి ప్రాథమిక చికిత్స చేయాలనే అంశంపై ఆయన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు మేనేజర్ దండమూడి రాంబాబు, లింగబాబు, రామశంకర్, మదార్‌సాహెబ్, దుర్గా ఓబీ కంపెనీ ఇంచార్జి బిపిన్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలి

**-మణుగూరు ఎంపీడీవోకు పెసా కమిటీ వినతి**

*మణుగూరు, ప్రభాతవార్త, మే 17:*

మండలంలో నెలకొన్న పలు రకాల ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మణుగూరు మండల పెసా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ఎంపీడీవో చంద్రమౌళిని కలిసి వినతి పత్రం అందజేశారు. ప్రతి గ్రామపంచాయతీ అభివృద్ధి కోసం చట్టబద్ధంగా విధులు నిర్వహించాలని అక్రమ కట్టడాలు, రియల్ ఎస్టేట్ వ్యాపారులపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని, ప్రతి గ్రామపంచాయతీలో ఉపాధి హామీ పనులు కల్పించాలనే తదితర అంశాలతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించినట్లు పెసా మండల కమిటీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సోడె రవికుమార్, పూనెం రమేష్, కొండ్రు మల్లేష్, పాల్వంచ శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఉచితంగా పంపిణీ చేయాలి

**-నేనుసైతం సోషల్ రెస్పాన్సిబులిటీ ఆర్గనైజేషన్ అధ్యక్షులు భూక్య ప్రసాద్**

*మణుగూరు, ప్రభాతవార్త, మే 17:*



ఎండలు మండిపోతున్నాయని, అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్న నేపథ్యంలో పినపాక నియోజకవర్గం వ్యాప్తంగా పారిశ్రామిక కేంద్రాల్లో కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేయాలని నేనుసైతం సోషల్ రెస్పాన్సిబులిటీ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు భూక్య తార ప్రసాద్ అన్నారు. ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడారు. పినపాక, మణుగూరు మండలాల్లో బీటీపీఎస్, మణుగూరు మండలంలో సింగరేణి సంస్థ, అశ్వాపురంలో హెవీ వాటర్ ప్లాంట్, బూర్గంపాడు మండలంలో టీపీఎల్ సంస్థల నందు అనేక మంది కార్మికులు పని చేస్తున్నారని వేసవి కాలంలో ఎండలు దంచికొడుతున్న సందర్భంగా ఆయా మండల కేంద్రాల్లోని ప్రధాన కూడళ్లలో మజ్జిగ, మంచినీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేయాలని ఆయన కోరారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

*మణుగూరు, ప్రభాతవార్త, మే 17:*



మణుగూరు మండలం కూనవరం గ్రామపంచాయతీలో బుధవారం కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కూనవరం, పీవీ కాలనీ, వైఎస్సార్ నగర్ గ్రామాల్లోని లబ్ధిదారుల వద్దకు వెళ్లి మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు చేతుల మీదుగా చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఏనిక ప్రసాద్, ఆర్.శ్రీనివాసరావు, మణుగూరు మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ముత్యం బాబు, మహిళా అధ్యక్షురాలు రమాదేవి, వీఆర్ఏ భాగ్యలక్ష్మీ, ఎంపీటీసీ సభ్యులు కోటేశ్వరరావు, సరిత, సమ్మక్క, ఏఎంసీ డైరెక్టర్ బాబురావు, మిట్టపల్లి కిరణ్‌కుమార్, షబీనా, హబీబ్, మడి వీరన్నబాబు, సురేష్, వెంకట్రావ్, నాగేశ్వరరావు, వెంకన్న, రాములు తదితరులు పాల్గొన్నారు.

# మతోన్మాదశక్తులకు చరమగీతం పలికే సమయం ఆసన్నమైంది

### -ప్రజాసమస్యలపై ఉద్యమపోరాటాలకు సిద్ధం-మధిర నియోజకవర్గంలో ప్రజల్లోకి 'సిపిఎం'

## రాష్ట్రకమిటి సభ్యులు పొన్నం,పాలడుగు

*మధిర,మే17ప్రభాతవార్త*

దేశంలో మతోన్మాదశక్తులను ప్రజాక్షేత్రం నుండి పారద్రోలే పాత్రలో కీలకంగా వ్యవహరించడమే కాకుండా ప్రజాసమస్యలపై ఉద్యమపోరాటాలకు ప్రణాళికలను సిద్ధం చేస్తున్నట్లు సిపిఎం రాష్ట్రకమిటి నాయకులు పొన్నంవెంకటేశ్వరరావు,మధిర నియోజకవర్గ ఇంఛార్జ్ పాలడుగుభాస్కర్‌లు పేర్కొన్నారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జోనల్ సమావేశాల్లో బాగంగా మడుపల్లి గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. దేశానికి మతోన్మాద విధానాలతో లౌకికవాదానికి, ప్రజాస్వామ్య విలువల అస్థిత్వానికి భంగం కలిగే విధంగా జరుగుతున్న బిజెపి పాలనను దేశంలో,రాష్ట్రాల్లో ప్రజలు తిరస్కరించే రోజుల దగ్గరపడ్డాయని, దీనిని కర్నాటక లో జరిగిన ఎన్నికల ఫలితాలే నిదర్శనమన్నారు. ప్రజాసమస్యలపై పోరాటమే లక్ష్యంగా రానున్న నెలరోజుల్లో ప్రణాళికాయుతమైన ఉద్యమకార్యచరణకు



సిద్ధమయినట్లు వారు పేర్కొన్నారు. నియోజకవర్గ పరిధిలో ఇండ్లులేని నిరుపేదలకు డబుల్‌బెడ్‌రూం ఇండ్లు మంజూరుచేసి నిర్మించి ఇవ్వాలని, అలాగే ఇండ్ల స్థలాలు ఉన్న వారికి ఇండ్లుకట్టుకునేందుకు ప్రభుత్వం ప్రకటించిన విధంగా నిధులు కేటాయించాలని డిమాండ్‌చేసారు. అలాగే రేషన్‌కేంద్రాలలో 14 నిత్యావసర సరుకులను ప్రభుత్వం ఇవ్వాలని, ఎస్సీ సర్టిఫికెట్ ఉన్న ప్రతిఒక్కరికి దళితబంధు ఇవ్వాలని, ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఎస్టీలకు కూడా ఎస్టీబంధును అమలుచేయాలని అన్నారు. నిరుద్యోగులకు ఉపాధితో పాటు భృతిని ఇవ్వాలని, ఉచతివిద్యహాలను అమలుచేయాలని, విద్యవైద్యం ప్రభుత్వమే కార్పోరేట్‌స్థాయి సేవలను అందించాలని అన్నారు. వీటన్నింటిపై సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వచ్చే నెలలో పోరాటానికి సిద్ధమవుతున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో మధిర పట్టణ సిపిఎం బాద్యులు తెలప్రోలురాధాకృష్ణ,ఫణీంద్రకుమారి,విల్సన్,నాగేశ్వరరావు,పుచ్చకాయలకిశోర్,సాగివెంకట్రావమ్మ,కృష్ణవేణి,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.




## ప్రతిభ ఉంటే ఏదైనా సాధించవచ్చు

### -విద్యార్థికి అభినందనలు,పలుపరామర్శల్లో 'నందిని'



*మధిరటౌన్,మే17ప్రభాతవార్త*

విద్యార్థులు విద్యపై లక్ష్యంతో పట్టుదలతో చదివితే ఏదైనా సాధించవచ్చునని, ప్రతిభకు కొలమానం లేదని జిల్లా కాంగ్రెస్‌నాయకురాలు మల్లునందిని పేర్కొన్నారు. బుధవారం ఆమె మధిర మండలంలోని కృష్ణాపురం,ఖాజీపురం, మాటూరు.మాటూరుపేట, సిద్దినేనిగూడెం తదితర గ్రామాలలో పర్యటించారు. ఈక్రమంలో పలుకుటుంబాలను పరామర్శించిన ఆమె ఆయా కుటుంబాలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. మాటూరుపేట జడ్పీహైస్కూల్ విద్యార్థి మైలవరపు సాయివినయ్ టెన్త్‌లో 9.5జిపిఎ సాధించడం పట్ల ఆవిద్యార్థిని వారి కుటుంబసభ్యులతో కలిసి అభినందించారు. ఈకార్యక్రమాలలో పార్టీ మండల కమిటి అధ్యక్షుడు సూరంశెట్టికిశోర్,నాయకులు కర్నాటిరామరావు,బాలరాజు,దుంపావెంకటేశ్వరరెడ్డి,ఆదిమూలంశ్రీను,కొంగలప్రసాద్‌లతో పాటు ఆయా గ్రామాల కమిటి అధ్యక్షులు నాయకులు పాల్గొన్నారు.

# ప్రజలకోసమే మన నేత 'భట్టి' పాదయాత్ర

### -సమయం ఆసన్నమైంది ప్రతినిమిషం కష్టపడాలి-నమన్వయంతో కష్టపడాల్సి అవసరం ఉంది

## పార్టీ శ్రేణులతో మల్లునందిని

*మధిర,మే17ప్రభాతవార్త*

రాష్ట్రంలో నెలకొన్న సమస్యలను తెలుసుకుంటూ ప్రజలను చైతన్యంచేస్తూ వారికి కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం ద్వారానే న్యాయం జరుగుతుందన్న విశ్వాసాన్ని కల్పిస్తూ మధిర ఎమ్మెల్యే సిఎల్‌పినేత మల్లుభట్టివిక్రమార్క పాదయాత్ర చేస్తున్నారని భట్టివిక్రమార్కసతీమణి, జిల్లానాయకురాలు మల్లునందిని అన్నారు. బుధవారం మధిరలోని ఎమ్మెల్యేక్యాంపు కార్యాలయంలో మండలపార్టీ ముఖ్యనాయకులు, కార్యకర్తలతో విస్తృతస్థాయి సమావేశాన్ని నిర్వహించారు. పేదలకష్టాలను తీర్చేందుకు



ఎంతోకష్టాన్ని అనుభవిస్తూ మన నాయకుడు చేస్తున్న పాదయాత్ర చారిత్రాత్మకమైనదన్నారు. పరాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ పక్షాన ప్రజలున్నారని, మనం వేసే వేయించే ప్రతిఓటు మధిర నియోజకవర్గాభివృద్ధి దిక్సూ చికానున్నదన్నారు. ప్రతి గ్రామంలో బూత్‌స్థాయిలో పార్టీని బలోపేతం చేసేదిశగా ప్రతిఒక్కరూ సమిష్టిగా సమన్వయంతో కలిసి పనిచేయాలన్నారు. భట్టివిక్రమార్క పాదయాత్ర విజయవంతం అనంతరం నిర్వహించే బహిరంగసభను విజయవంతం చేయాలని ఇందుకు ప్రతిగ్రామం నుండి పార్టీ శ్రేణులు,అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొనాలన్నారు. ప్రతిగ్రామాన పార్టీ ప్రచారాన్ని విస్తృతం గా చేయాలని, ప్రత్యేకించి భట్టివిక్రమార్క చేస్తున్న పాదయాత్ర,దాని లక్ష్యంపై ప్రచారాన్ని నిర్వహించాలని కోరారు. ఈకార్యక్రమంలో మండల బాద్యులు సూరంశెట్టికిశోర్,దారాబాలరాజు,అద్దంకిరవికుమార్,కర్నాటి రామారావు,బిట్ర ఉద్దండు, పులిబండ్లచిట్టిబాబులతో పాటు పలువురు ఉన్నారు.

## రక్తపోటు పట్ల అప్రమత్తంగా ఉండాలి



*మధిరటౌన్,మే17ప్రభాతవార్త*

ప్రస్తుత సామాజిక పరిస్థితుల్లో ప్రతి ఒక్కరు రక్తపోటుతో పాటు ఆరోగ్యంపై దృష్టి సారించాల్సిన అవసరం ఉన్నదని మాటూరుపేట పిహెచ్‌సి వైద్యాధికారి వెంకటేష్ అన్నారు. ప్రపంచరక్తపోటు దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం పిహెచ్‌సిలో ఎన్‌సిడి నోడల్ అధికారి వి.భాస్కర్‌రావుతో కలిసి ప్రభుత్వం అందచేస్తున్న బిపి,షుగర్ వ్యాధిగ్రస్తులకు మందుల కిట్‌లను పంపిణీచేసారు. ఈసందర్భంగా డా.వెంకటేష్‌మాట్లాడుతూ 30ఏళ్ళు దాటిన ప్రతిఒక్కరు రక్తపోటును తరచుగా పరిక్షించుకోవాలన్నారు. రక్తపోటు కలిగి మందులను వాడుతున్న వారు తప్పనిసరిగా వైద్యుల సలహాలతో మాత్రమే వాటి దోసును తగ్గించుకోవాలని, వ్యక్తిగత నిర్ణయాలతో మందులను వాడకుండా ఉంటే అది ఆరోగ్యపరంగా ప్రమాదానికి కారణం కావచ్చునన్నారు. ప్రభుత్వం ప్రతి పిహెచ్‌సి పరిధిలో అన్నిరకాల రక్తపరిక్షలను నిర్వహిస్తున్నదని, ప్రత్యేకంగా వ్యాధినిర్ధారణ జరిగిన వారికి మందులను కూడా ఉచితంగానే అందించడం జరుగుతుందన్నారు. రక్తపోటు విషయంలో అలసత్వం మానాలని,అప్రమత్తంగా వ్యవహరించాలని వారు కోరారు.ఈకార్యక్రమంలో వైద్యసిబ్బంది,ఫార్మసిస్టులు,ఆశకార్యకర్తలు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీనివాస్‌యాదవ్‌ను కలిసిన ఏకే పౌండేషన్ చైర్మన్

*తిరుమలగిరి సాగర్, మే 17, ప్రభాతవార్తః*

రాష్ట్ర పశుసంవర్ధక, ఫిషరీస్, సినిమాటోగ్రఫీ శాఖామంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను ఏకే పౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కట్టెబోయిన అనిల్‌కుమార్‌యాదవ్ బుధవారం అయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం సాగర్ నియోజకవర్గంలో రెండో విడత గొర్రెల పంపిణీ జాబితాలో మిస్ అయిన లబ్దిదారులందరికి పేర్లు వచ్చే విధంగా అధికారులకు సూచించాల్సిందిగా మంత్రిని అనిల్‌కుమార్‌యాదవ్ కోరారు. ఏకే పౌండేషన్ ద్వారా చేపడుతున్న కార్యక్రమాలను మంత్రి అభినందించారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి భవిష్యత్‌లో మంచి స్థానం లభిస్తుందన్నారు.

## ప్రశాంతంగా పాలిసెట్ ప్రవేశ పరీక్ష

*మహబూబాబాద్, మే17, ప్రభాతవార్త*

జిల్లాకేంద్రంలోని 8సెంటర్‌లలో బుధవారం నిర్వహించిన పాలిసెట్ ప్రవేశపరీక్ష ప్రశాంతంగా జరిగిందని జిల్లా కో ఆర్డినేటర్ డి.శోభారాణి తెలిపారు. జిల్లాలోని 8సెంటర్‌లలో 2063మంది విద్యార్థులకు గాను 1943మంది విద్యార్థులు హాజరయ్యారని అందులో 1127బాలుర కాగా 816మంది బాలికలు ఉన్నట్లు పెర్కొన్నారు. 64మంది బాలురు, 56మంది బాలికలు పరీక్షకు గైర్హాజరయ్యారని, ప్రతి సెంటర్‌లో పరీక్ష వ్రాసే విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పర్యవేక్షణ చేశామన్నారు.

## డోర్నకల్ రైల్వేస్టేషన్‌లో గవర్నర్



*డోర్నకల్, మే17, ప్రభాతవార్త*

ఎన్ఎస్ఎస్, రెడ్‌క్రాస్ సంస్థల సేవా కార్యక్రమాలు బుధవారం ఖమ్మంలో జరుగగా వాటికి హాజరైన రాష్ట్ర గవర్నర్ తమిళసై సౌందర్ రాజన్ అనంతరం రోడ్డు మార్గం గుండా ఖమ్మం నుండి డోర్నకల్‌కు చేరుకొని ప్రత్యేక రైల్లో హైద్రాబాద్‌కు బయలుదేరి వెళ్లారు. గవర్నర్ డోర్నకల్‌కు చేరుకోగానే మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కె.శశాంక, ఎస్పి శరత్‌చంద్రపవార్‌లు పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. స్థానిక సమస్యలపై నాయకులు గవర్నర్‌కు వినతిపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డివో కొమురయ్య, తహశీల్దారు స్వాతిబిందు, ఎంపిడివో అపర్ణ, సిఐ వెంకటరత్నం, చైర్మన్ వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు సర్టిఫికెట్ల బహుకరణ

**తిరుమలగిరి సాగర్, మే 17, ప్రభాతవార్తః** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అదేశాల మేరకు చీఫ్ మినిస్టర్స్ కప్ 2023 మండల స్థాయి క్రీడల పోటీలలో భాగంగా గెలుపొందిన, పాల్గొన్న క్రీడాకారులకు బుధవారం తిరుమలగిరి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఎంపీపీ అంగోతు భగవాన్‌నాయక్ చేతుల మీదుగా సర్టిఫికెట్లు బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సాగర్, తహసీల్దార్, ఎంఎస్‌వో, తలారి రవీందర్, పీఈటీ సునిత, మండల కో అప్షన్ సభ్యులు, క్రీడాకారులు ఉన్నారు.




## గౌడసంఘం హాస్టల్ ప్రారంభోత్సవంలో జిల్లా నాయకులు

కొత్తగూడెం టౌన్, మే 17 - ప్రభాతవార్త:



నాగోల్ ఉప్పల్ వద్ద ఏర్పాటు చేసిన గౌడసంఘం హాస్టల్‌ను బుధవారం ప్రారంభించారు. ఈ వేడుకలో రాష్ట్ర అధ్యక్షుడు పల్లె లక్ష్మణ్‌గౌడ్, మంత్రి శ్రీనివాస్ గౌడ్, మాజీ మంత్రి పద్మారావుగౌడ్, స్వామిగౌడ్, గీత పారిశ్రామిక చైర్మన్ పల్లె రవిగౌడ్‌లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బండి రాజుగౌడ్ పాల్గొన్నారు.

## సీఎం కప్ విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన ఎంపీపీ గుమ్మడి గాంధీ

పినపాక ప్రభాతవార్త:



మండల పరిధిలోని ఎల్చిరెడ్డి పల్లి గ్రామపంచాయతీ ఐలాపురం గిరిజన ఆశ్రమ పాఠశాలలో నిర్వహించిన సీఎం కప్ క్రీడా పోటీలలో విజేతలుగా గెలుపొందిన క్రీడాకారులకు ఎంపీపీ గుమ్మడి గాంధీ, మండల తహసిల్దార్ చల్ల ప్రసాద్ చేతుల మీదుగా బహుమతులు, సర్టిఫికెట్లను అందజేశారు. సీఎం కప్ క్రీడా పోటీలు బుధవారంతో ముగిసిన సందర్భంగా మండల స్థాయి సీకం కప్ క్రీడల్లో ఖో ఖో, వాలీబాల్, కబడ్డీ క్రీడపోటీల్లో ప్రతిభ కనబరిచారు. క్రీడాకారులు ఈనెల 22, 23, 24 తేదీలలో జిల్లా స్థాయిలో జరిగే పోటీల్లో పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు. పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు సామ్రాజ్యం, సూపరిడెంట్ శ్రీనివాస్, ఇన్చార్జ్ ఎంపీఓ జైపాల్ రెడ్డి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ, పీడీ ఆదినారాయణ, పీఈటీలు పోలబోయిన అనిల్, వీరన్న, బాయమ్మ, నరేష్ పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది క్రీడాకారులు పాల్గొన్నారు.

## కేయూ అభివృద్ధిలో ప్రతీ ఒక్కరు భాగస్వాములై ఉండాలి

### -కేయూ వీసీ ఆచార్య తాటికొండ రమేష్

ఎడ్యుకేషన్ కేయూ, మే17 ప్రభాతవార్త :

కేయూ అభివృద్ధిలో ప్రతీ ఒక్కరు భాగస్వాములై ఉండాలని కేయూ వీసీ ఆచార్య తాటికొండ రమేష్ అన్నారు. కేయూలో బుధవారం సెమినార్ హాల్‌లోజరిగిన కార్యక్రమంలో కేయూ వీసీ ఆచార్య తాటికొండ రమేష్ ఉద్యోగస్తులతో మాట్లాడుతూ విశ్వవిద్యాలయం అనేది ఇది ఏ ఒక్కరిది కాదని, ప్రతీ ఒక్కఉద్యోగికి సంబంధిం చింది కాబట్టి ప్రతీ ఉద్యోగి యూనివర్సిటీ ఎదుగుదలలో భాగస్వాములై ఉండాలని అన్నారు. అప్పుడే యూనివర్సిటీ ఎదుగుదుందని తెలిపారు. మనకు 25, 26, 27తేదీలలో న్యాక్ బృందం వస్తుందని కనుక ముందస్తుగా మన పనులను ఏవిధంగా చేయాలో చెప్పారు. కిందిస్థాయి నుంచి మొదలు కొని పై స్థాయి అందరూ సమయ స్ఫూర్తితో వ్యవహరించాలని, యూనివర్సిటీ అంచలంచెలుగా ఎదగాలని ఎదుగుదల కోరకునే వారిలో మీతోపాటు నేనుకూడా ఉంటానని తెలిపారు.

## విద్యా సంస్థల్లో ఉద్భవించిన ప్రతిపక్ష స్వరం ?

ఖమ్మం, ప్రభాతవార్త

ఖమ్మం విద్యా వ్యవస్థలో ఓ స్వరం దిక్కారానికి నాంది పలికిందా? రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ఇలాకలో విద్యనే వ్యాపారంగా మలుచుకొని శాకోపా శాఖలుగా గల్లికొక బ్రాంచ్‌ను స్థాపించి ఇంతకాలం చలామణి అయిన ఆ చైతన్యం పాలకపక్షంపై రెంట్టింపైన స్వరం పెంచిందా..? రాష్ట్ర గవర్నర్ తమిళసై ఖమ్మం పర్యటనకు ఓ పథకం ప్రకారం ఆహ్వానించి సై అంటే సై అనే విధంగా చాప కింద నీరులా కాలు దువ్వుతుందా..? అంటే అవుననే సమాధానం వస్తుంది రాజకీయ విశ్లేషకుల నుంచి.. ఏమిటా కథ.. ఏమిటా విశేషాలు..

ఖమ్మం జిల్లా అంటేనే రాష్ట్ర విద్యా వ్యవస్థలో కొదవలేని ర్యాంకులకు నిలువుటద్దం ఖమ్మం ఖిల్లా. అటువంటి విద్య వ్యవస్థ ఒక ప్రశాంత నిలయానికి నిదర్శనంగా నిలిచింది. ఇది జగమెరిగిన సత్యం ఎవరు కాదన లేనిది. హైదరాబాద్ తర్వాత నాణ్యమైన విద్యకు ఖమ్మం పెట్టింది పేరుగా నిలిచింది. ఇంతకాలం ప్రశాంతంగా ఉన్న విద్యా వ్యవస్థలో అనుకోకుండా పెనుమార్పులకు కారణాలు ఏమిటి.. రాష్ట్ర గవర్నరళ్ తమిళసైనిగత రెండు నెలలుగా పట్టుబట్టి ఆమెనే ఏరికోరి శ్రీ చైతన్య ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో వై-20 సదస్సుకు గవర్నర్‌ను ఆహ్వానించడంపై ఖమ్మం జిల్లాలో రాజకీయ దుమారం రేపుతుంది.

ఓ వైపు రాజ్ భవన్‌కు ప్రగతి భవన్‌కు మధ్య సఖ్యత లేకపోవడం అందరికి తెలిసిందే. గవర్నర్ అంటే తెలంగాణ సర్కార్ ఒంటి కాళ్లపై లేస్తుంది. మంత్రులు గాని, ఎమ్మెల్యేలు గాని, ఇతర ప్రజా ప్రతినిధులు సైతం గవర్నర్ తీరును విమర్శి స్తూ వస్తున్నారు. ఇటువంటి పరిస్థితులలో సాదారణంగా గవర్నర్‌ను ఆహ్వానించాలంటేనే ఒకటికి పదిసార్లు ఆలోచన చేస్తుంటారు. అటువంటిది 10 నిమిషాల్లో ముగించే చిన్నపాటి సదస్సుకు మల్లంపాటి వారు రాజకీయ వ్యూహం ఏమి పన్ని ఆమెను ఆహ్వానించారు అనే సందేహం కూడా వ్యక్తం అవుతుంది. మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌తో విద్య సంస్థల యాజమాన్యం నాటి నుంచి కూడా సక్యతగానే వస్తూ ఉన్నారు. అటువంటిది అందులో ఓ స్వరం ఒక్క అడుగు ముందుకేసి తరుముకొస్తున్న ఎన్నికల వేళ ఏకంగా గవర్నర్‌నే తన కళాశాలకు ఆహ్వానించడం అందరిలో చర్చమొదలైంది.

శ్రీ చైతన్య విద్యా సంస్థలు అంటేనే వివాదాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారిందని ఖమ్మం జిల్లాలో ఒక ముద్ర పడి ఉంది. ఈ విద్యా సంస్థలో అనేక మంది విద్యార్థులు చనిపోయారు. అనుమతులు లేకుండా వీదిఒక్క బ్రాంచ్‌లు కొనసాగుతున్నాయి. విచ్చలవిడిగా నియంత్రణ లేని ఫీజులు పెంచుతూ కోట్లాది రూపాయలు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని, నిత్యం విద్యార్థి సంఘాలు గగ్గోలు పెడుతున్నాయి. నా వాడు. నా కులపోడు అనుకోవచ్చు. ఏనాడు కూడా రాజకీయ జోక్యం ఎక్కడ కనిపించేది లేదు. ఇంత వరకు కథ భాగానే ఉన్నా రాష్ట్ర గవర్నర్ శ్రీ చైతన్య విద్యా సంస్థలకు రావడం పట్ల ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశమైంది. మల్లంపాటి వారు ఎన్నికల వేళ ఏమైనా కొత్త కథ, స్క్రీన్ ప్లే డైరెక్షన్ ఏమైనా ప్లాన్ చేస్తున్నారా అనే అనుమానాలు రాజకీయంగా చర్చించుకోవడం కొసమెరుపు.

విద్యా వ్యవస్తలలో ఓ కమల స్వరం ఉద్భవించే అవకాశాలు ఏమైనా ఉన్నాయా అనే అనుమానాలు కూడా తమిళసై పర్యటనతో వ్యక్తమవుతున్నాయి. ఎప్పుడు బోడ మల్లయ్య లాగానే ఉండాలా ఏంటి? ఆలోచన శక్తి ఉంది. వీధి కో బ్రాంచ్ ఉంది. చేతిలో నాలుగు డబ్బులు ఉన్నాయి. అంతకన్నా ఏమి కావాలి ఏంటి?

## యూనివర్శిటీ కాంట్రాక్టు అధ్యాపకులందరినీ రెగ్యులరైజ్ చేయాలి

ఎడ్యుకేషన్ కేయూ, మే17 ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్రంలో 12విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులను అందరిని రెగ్యులరైజ్ చేయాలని చెప్పి బుధవారం కేయూ పరిపాలన భవనంముందు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేయూ కాంట్రాక్టు లెక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీధర్ కుమార్‌లోధ్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 12విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న 1335మంది కాంట్రాక్టు అధ్యాపకులను అందరిని రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం 2015సంవత్సరంలో యూనివర్శిటి కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులరైజ్‌కు సంబంధించిన పూర్తి వివరాలను సర్క్యులర్ రూపంలో తీసుకోవడం జరిగింది కానీ ఈరోజు వరకు




కూడా రెగ్యులరేషన్ కాకపోవడం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి యూనివర్శిటీలో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులను అందరిని రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో కేయూ కాంట్రాక్టు లెకర్చర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆర్‌డి.ప్రసాద్, డా.నాగయ్య, డాక్టర్ మధుకర్‌రావు, గోపీనాథ్, డా.కృష్ణ, జరుపుల చందులాల్, డా.నరసిం హులు, గడ్డం కృష్ణ, డా.రాధిక, డా.వినీత, డా.కొమురయ్య, డా.నరసింహులు, చీకటి శ్రీనివాస్, చాడ స్వామి, ప్రియాంక, దామోదర్, సురేష్ పాల్గొన్నారు.

## క్రీడలు స్నేహ భావాన్ని పెంపొందిస్తాయి

రాయపర్తి, మే 17, ప్రభాతవార్త

క్రీడలు స్నేహ భావాన్ని పెంపొందిస్తాయనీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో తెలంగాణ క్రీడా మైదానంలో తెలంగాణ ప్రభుత్వ నిర్వహిస్తున్న సీఎం కప్ 2023 క్రీడలలో భాగంగా 3వ రోజు వంకుతోడు వర్సస్ జగన్నదపల్లి గ్రామాలలో జరుగుతున్న వాలీబాల్ ఫైనల్ మ్యాచ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు స్నేహ భావాన్ని పెంపొందిస్తాయనీ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం గ్రామీణ క్రీడాకారులను వెలికి తీసేందుకు సీఎం కప్ క్రీడలు నిర్వహిస్తుందని అన్నారు. మండల స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులను జిల్లా స్థాయికి పంపాయించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, ఎంపీడీఓ జి కిషన్, తహసీల్దార్ కుసుమ సత్యనారాయణ, ఎస్ఐ బందారి రాజు, ఎంపీవో రామ్మోహన్, మండల నోడల్ అధికారి గారే కృష్ణ మూర్తి, ఏపివో కుమార్ గౌడ్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఉండటి సతీష్, సర్పంచ్‌ల ఫోరమ్ మండల అధ్యక్షుడు రెంటాల గోవర్ధన్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, క్రీడాకారులు, మహిళా క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## మిత్రునికి ఆర్థిక సహాయం అందించిన ఎస్ఎస్‌సి క్లాస్‌మేట్స్



రాయపర్తి, మే 17, ప్రభాతవార్త

రాయపర్తి మండలం కొండూరు గ్రామంలో ఎనబోతుల శ్రీనివాస్ రావు(దుర్మికి) కుమారుడు ఎనబోతుల అజయ్ (34) ఇటీవల బ్రెయిన్ స్టోక్‌తో మరణించగా బుధవారం అజయ్ దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొని అజయ్ కుమార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి 65000 రూపాయలు ఆర్థిక సహాయం అజయ్ ఎస్ఎస్‌సి క్లాస్‌మేట్స్ 2002-2003 బ్యాచ్ అందించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ విజయ, జి అనిత, ఎస్ సంధ్యారాణి, జి మంజుల, ఎస్ సురేష్, బి రాజేష్, ఆర్ రాజు, సిహెచ్ రాజు, కే రాజు, జి యాకయ్య, జి రవి, ఎస్ రవీందర్, ఆర్ విష్ణు, జి అనిత తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన సమస్యలపై గవర్నర్‌కు వినతి

**లక్ష్మీదేవిపల్లి, మే 17 - ప్రభాతవార్త:**

లంబాడీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందర్యరాజన్‌ను ఇల్లెందు గెస్ట్‌హౌస్‌లో కలిసి గిరిజన సమస్యలపై వినతి పత్రం అందించారు. న్యాయవాది, లంబాడీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు బానోత్ రమేష్ నాయక్ గిరిజన ఏజెన్సీ ప్రాంతాల్లో మైనింగ్ కార్యకలాపాలునిర్వహిస్తూ సింగరేణి సంస్థ గిరిజన హక్కులను కాలరాస్తుందని, ఉద్యోగ నియామకాల్లో రూలాప్ రిజర్వేషన్ అమలు చేయడం లేదని, కారుణ్య నియామకాల్లో సైతం రూలాఫ్ రిజర్వేషన్ అమలు చేయకపోవడం వల్ల గిరిజనులకు తీవ్ర



అన్యాయం జరుగుతుందని, వెంటనే సింగరేణిలో జరుగుతున్న కారుణ్య నియామకాలపై క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరిపి రూలాప్ రిజర్వేషన్ అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పోడు భూములకు పట్టా పాస్ పత్రాలు పంపిణీ, 2006 అటవీ హక్కు చట్టం సక్రమంగా అమలు చేసి గిరిజనులకు న్యాయం చేయాలని, గిరిజన పది శాతం రిజర్వేషన్లు తొమ్మిదవ షెడ్యూల్‌లో చేర్చాలని, భారత రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్‌లోని గిరిజన చట్టాలలైన 1/70, పెసా చట్టాలను ఉల్లంఘన జరుగుతుందని, కనీస రక్షణ కల్పించడంలో తెలంగాణ ప్రభుత్వం విఫలమైందని అన్నారు. గిరిజన చట్టాలు సక్రమ అమలుపై చర్యలు తీసుకోవాలని కోరారు. గుగులోత్ మోహన్ నాయక్ ఉన్నారు.

## ప్రశాంతంగా పాలీసెట్ పరీక్ష

### - 3682 మంది హాజరు... 266 మంది గైర్హాజరు

**చుంచుపల్లి, మే 17 - ప్రభాతవార్త:**



పాలీసెట్ 2023 ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. బుధవారం భద్రాద్రి జిల్లాలోని మొత్తం 13 కేంద్రాలు, ఖమ్మం జిల్లాలోని సత్తుపల్లిలో 3 కేంద్రాలు కలిపి మొత్తం 16 కేంద్రాల్లో విద్యార్థులకు అన్ని వసతులు ఏర్పాటు చేసినట్లు పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్, జిల్లా కో ఆర్డినేటర్ నాగముని నాయక్ తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు పరీక్ష జరిగింది. ఎండల తీవ్రత అధికంగా ఉండటంతో పరీక్షా



కేంద్రాల వద్ద చల్లటి తాగునీటిని ఏర్పాటు చేశారు. మొత్తం 3948 మంది హాజరుకావాల్సి ఉండగా 3682 మంది హాజరయ్యారు. 266 మంది గైర్హాజరయ్యారు.

## జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోండి : విజయాబాయి

**జూలూరుపాడు, మే 17 - ప్రభాతవార్త:**

ఈ నెల 29వ తేదీన నిర్వహించే జాబ్ మేళాను యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని వైరా నియోజకవర్గ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఎమ్మెల్యే అభ్యర్థి విజయబాయి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఆమె మెగా జాబ్‌మేళా పోస్టర్లను ఆవిష్కరించారు. నిరుదోనయగ యువతీ యువకులు ఈ అవకాశ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని, అందరూ ఉద్యోగాలు సాధించి కుటుంబాలకు చేదోడు వాదోడులా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ దుద్దుకూరి మధుసూధన్, నర్నినేని పుల్లారావు, పోతురాజు నాగరాజు, కోట కుమార్‌బాబు, మందా సురేష్, దేవేందర్, గుంటక నరసింహారావు, తప్పెట్ల రాములు, సమీర్, నరేష్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



## ముగిసిన సీఎం కప్ క్రీడా పోటీలు

**చంద్రుగొండ, మే 17 - ప్రభాతవార్త:**



చంద్రుగొండలోని క్రీడా ప్రాంగణంలో మూడు రోజుల పాటు జరిగిన సీఎం కప్ క్రీడా పోటీలు బుధవారంతో ముగియడంతో బహుమతి ప్రధానం జరిగింది. మండలంలోని 14 పంచాయతీల నుంచి 8 కబడ్డీ జట్లు హాజరయ్యాయి. వీటిలో ప్రథమ బహుమతి వెంకట్యాతండా పంచాయతీ వంకనంబర్ గ్రామ జట్టు గెలుచుకున్నారు. ద్వితీయ బహుమతి గానుగపాడు జట్టు గెలుచుకున్నారు. వాలీబాల్ పోటీలకు 16 జట్లు హాజరయ్యాయి. వీటిలో ప్రథమ బహుమతి అయ్యన్నపాలెం, ద్వితీయ బహుమతిని దామరచర్ల జట్లు గెలుచుకున్నాయి. ఖోఖో క్రీడకు 4 జట్లు హాజరయ్యాయి. వీటిలో ప్రథమ బహుమతిని మద్దుకూరు, ద్వితీయ బహుమతిని దామరచర్ల టీం గెలుచుకున్నాయి. వంద మీటర్ల పరుగుపందెంలో రాహుల్ (మద్దుకూరు) మొదటి బహుమతి, రోహిత్ ద్వితీయ బహుమతి గెలుచుకున్నారు. 200 మీటర్ల పరుగుపంగెంలో దామచర్లకు చెందిన కార్తీక్, శ్రీనులు ప్రథమ, ద్వితీయ బహుమతులు గెలుచుకున్నారు. లాంగ్‌జంప్‌లో 18 మంది పాల్గొనగా మద్దుకూరుకు చెందని సాయి రాహుల్, రాంచందర్‌లో మొదటి, ద్వితీయ స్థానాలు గెలుచుకున్నారు. అనంతరం ఎంపీపీ పార్వతి, ఎంపీడీవో రేవతి చేతుల మీదుగా బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వర్స్సా రవికుమార్, ఎంఈవో సత్యనారాయణ, ఎంపీవో తోట తులసీరాం, జెడ్పీ కో ఆప్షన్ మెంబర్ రసూల్, నాయకులు కృష్ణారెడ్డి, భోజ్యానాయక్, సారేపల్లి శేఖర్‌లు పాల్గొన్నారు.

## విత్తన డీలర్లతో సమావేశం

**చంద్రుగొండ, మే 17 - ప్రభాతవార్త:**

మండలంలోని చంద్రుగొండ రైతు వేదికలో డివిజన్ సీడ్ డీలర్స్ సమావేశాన్ని అశ్వారావుపేట ఏడీఏ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ఏడీఏ మాట్లాడుతూ... సీడ్ డీలర్లు కల్తీ విత్తనాలు విక్రయించవద్దని, మంచి విత్తనాలను రైతులకు అందించాలని అన్నారు. ఎవరైనా గ్రామాల్లో కల్తీ విక్రయాలు చేసే వారిని గుర్తించి వెంటనే తమక తెలియ జేయాలని కోరారు. డివిజన్‌లో కల్తీ విత్తనాలు విక్రయించకుండా అందరూ సహకరించాలని కోరారు. చంద్రుగొండ, దమ్మపేట, అశ్వారావుపేట, అన్నపురెడ్డిపల్లి ఏవోలు, ఏఈవోలు పాల్గొన్నారు.






## సివిల్ డిపార్ట్‌మెంట్‌లో సమస్యలపై స్పందించిన రజాక్

**కొత్తగూడెం, మే 17 - ప్రభాతవార్త:**



సింగరేణి కొత్తగూడెం ఏరియా సివిల్ డిపార్ట్‌మెంట్‌లో ఉన్న సమస్యలపై పిట్ సెక్రటరీ సీహెచ్ కుమారస్వామి ఆధ్వర్యంలో ఉద్యోగుల సమస్యలను టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్‌కు తెలిపారు. ఆయన వెంటనే స్పందిస్తూ ఈఈ రాజారాం దృష్టికి తీసుకెళ్లి వెంటనే పరిష్కరించాలని తెలిపారు. అదే విధంగా రుద్రంపూర్, రామవరం కాలనీల్లో వచ్చినటువంటి నీటి ఇబ్బందిని తెలియజేశారు. నీటి సరఫరాకు సంబంధించి పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేసి కాలనీ వాసులకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. ఆయన వెంట భాస్కర్, మోహన్‌రెడ్డి, వెజ్జాల శ్రీనివాస్, లెనీన్‌బాబు, కొమరయ్య, పోశం శ్రీనివాస్, భరత్, చిరంజీవి, రాజేందర్, కోరి తదితరులు పాల్గొన్నారు.

## పదిలో స్టేట్ ర్యాంకులు, మెరిట్ మార్కులు సాధించిన విద్యార్థులకు సన్మానం

**పాల్వంచ, మే 17 - ప్రభాతవార్త:**



పదో తరగతిలో స్టేట్ ర్యాంకులు, మెరిట్ మార్కులతో పాల్వంచ పట్టణానికి వన్నె తెచ్చిన విద్యార్థుళకు దశావతారములు గల శ్రీ సీతారామాలయంలో చలువాది ట్రస్టు ద్వారా ట్రస్టు ఫౌండర్, చాంబర్ ఆఫ్ కామర్స్ కన్వీనర్ చలువాది ప్రకాష్ రాజ్యలక్ష్మీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. తహసీల్దార్ రంగాప్రసాద్, మున్సిపల్ కమిషనర్ చింతా శ్రీకాంత్‌ల చేతుల మీదుగా మెరిట్ మారునకలు వచ్చిన విద్యార్థులకు మెమోంటోలు ఇచ్చి శాలువ కప్పి సన్మానించారు. సమాజానికి కావాల్సిన ఎన్నో కార్యక్రమాలు చలువాది ప్రకాష్ చేయడం మేము చాలా సార్లు చూశామని, కానీ ఇప్పుడు జరిగిన ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులను ప్రోత్సహించినట్లైందని అన్నారు. ఈ కార్యక్రమంలో బచ్చు శ్రీనివాస్, డోగిపర్తి సతీష్, వంకధార ఇందిర, కోలాటం శ్రీలక్ష్మీ, ఉప్పల వెంకటేశ్వర్లు, దారం శ్రీనివాస్, ఆరెంజ్ శ్రీనివాస్, స్వీట్ మ్యాజిక్ దుర్గాప్రసాద్, మేదరమెట్ల శ్రీనివాస్, బచ్చు రాంకుమార్, కొదుమూరి బాలకృష్ణ, కాసుల చంద్రశేఖర్, కేటీపీఎస్ వెంకటేష్, మానేపల్లి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.






## వైభవోపేతంగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం వైభవోపేతంగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని



భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

## ఆటో యూనియన్ నూతన కార్యవర్గం ఎన్నిక

**-అధ్యక్షుడిగా షేక్ సాధిక్ పాషా,**

**ఏకగ్రీవంగా ఎన్నుకోన్న యూనియన్**

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

మండలం కేంద్రంలో గల ఆటో అడ్డాలో నూతన కార్యవర్గం ఎన్నిక కావడం జరిగింది. ఈ క్రమంలో షేక్ సాధిక్ పాషాని అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులు షేక్ అన్వర్ పాషాని ఎన్నుకొగా అధ్యక్షుడిగా కన్నా శ్రీనివాసారావుని ఎన్నుకున్నారు. అదేవిధంగా యూనియన్‌లో మెంబర్లుగా ఉంటున్న వారిని పలు పదవులుగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శి పెద్ద యాకూబ్, సహాయ కార్యదర్శి కేసుపాక సంపత్, ప్రచార కార్యదర్శి చిప్పా సాయి నిఖిల్, ప్రచార సహాయ కార్యదర్శి షేక్ మైన్, ట్రెజరర్ కోట దారుగాని అదేవిధంగా జనరల్ భాడి మెంబర్లను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ సభ్యులు అందరూ పాల్గొన్నారు.



# సీఎం కప్ క్రీడల విజేతలకు సర్టిఫికేట్‌లందజేత

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలంలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడలు బుధవారం ముగిసాయి. మండల పరిధిలోని ఆర్లగూడెం గ్రామంలో ఉన్న గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో నిర్వహించిన పలు ఆటల పోటీల్లో విజేతలకు ఎంపీపీ రేసులక్ష్మీ, జడ్పీటీసీ తెల్లం సీతమ్మ చేతులమీదుగా మెరిట్ సర్టిఫికేట్‌లను అందించారు. కబడ్డీ పోటీల్లో ప్రగళ్ళపల్లి క్రీడాకారులు ప్రథమ స్థానం సంపాదించగా ఆర్లగూడెం టీం ద్వితీయ స్థానం







పొందింది. వాలీబాల్ పోటీల్లో అంజిపాక టీం విన్నర్స్‌గా, చెరుపల్లి టీం రన్నర్స్‌గా నిలిచారు. ఖోఖోలో ఆర్లగూడెం టీం విన్నర్స్‌గా ఫుడ్‌బాల్‌లో కొత్తపల్లి టీం విన్నర్స్‌గా నిలిచారు. విజేతలకు, ఆటల పోటీలలో పాల్గొన్న క్రీడాకారులందరికి మెరిట్ సర్టిఫికేట్‌లను అందించారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం ఎంపీడీవో జీ.ముత్యాలరావు, ఎంఈవో సున్నం సమ్మయ్య, పలువురు సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, పీఈటీలు, పీడీలు క్రీడాకారులు పాల్గొన్నారు.

# ప్రతి పేద విద్యార్థి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి

**దేశం గర్వించే విధంగా విద్యాభివృద్ధి ఉండాలి**

**150 దేశాలకు కరోనా వ్యాక్సిన్ అందించి ఘనత మనదే**

**దేశ భవిష్యత్ విద్యార్థుల చేతుల్లో ఉంది**

**రాష్ట్ర గవర్నర్ తమిళసై సౌందర్య రాజన్**

ఖమ్మం, మే 17, ప్రభాతవార్త:






దేశం గర్వించే విధంగా విద్యాభివృద్ధి ఘననీయంగా పెరగాలని, ఒక పేదవాడు కడుపేదగా మారకూడదని, ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలకకు చేరుకునే విధంగా ఎదగాలని రాష్ట్ర గవర్నర్ పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ తమిళసై సౌందర్య రాజన్ అన్నారు. ఖమ్మం రూరల్ మండల పొన్నెకల్లులోని శ్రీ చైతన్య ఎడ్యుకేషనల్ సొసైటీ కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం జి 20, వై 20 ఇండియన్ సెలబ్రెషన్ వేడుకలలో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందదర్భంగా తమిళసై సౌందర్య రాజన్ మాట్లాడుతూ విద్య ద్వారానే ఏమైనా సాధించవచ్చని, విద్యార్థి దశ చాలా విలువైందని, తల్లిదండ్రులు కలలను సాకారం చేసే విధంగా మరింత ఉన్నత స్థితికి చేరుకోవాలని సూచించారు. పేదవాడిగా పుట్టడం తప్పు కాదని, మరింత నిరుపేదగా మిగిలిపోవడమే బాధకరమని అటువంటి పరిస్థితులు ఎవరికీ రాకూడదని అన్నారు. టైఫాయిడ్, మలేరియా, వంటి రోగాలు వస్తేనే తట్టుకున్న శక్తి మనకు ఉండేది కాదని, అటువంటిది కరోనా వ్యాధిని నిర్మూలించేందుకు మన దేశంలో వ్యాక్సిన్‌ను కనుక్కోవడం , ఆ వ్యాక్సిన్‌ను 150 దేశాలకు ఎగుమతి చేయడం నిజంగా గర్వించదగ్గ విషయమని అన్నారు. ప్రపంచం దేశాలు కరోనా మహమ్మారి దాటి విలవిలలాడాయని, ప్రపంచ దేశాలు శభాష్ అనిపించుకునే విధంగా మన దేశంలోనే వ్యాక్సిన్‌ను కనుక్కోవడం అభినందనీయమని అన్నారు. 75 శాతం మంది చిన్న పిల్లలు ట్రెడిషనల్ ఫుడ్‌కు అలవాటు పడుతన్నారని, లంచ్ బాక్స్ చూసిన న్యూడిల్స్, మంచూరియా, ఫ్రైడ్‌రైస్‌లు ఇతర తను బండారాలు అధికంగా కనిపిస్తున్నాయని, ఇండియన్ కల్చర్‌కు తగినట్లుగా ఆహారపు అలవాట్లలో మార్పులు అవసరమని అన్నారు. ఎక్కువుగా మన శరీరం తట్టుకునే విధంగా ఇండియన్ ఫుడ్‌కు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. నేటి సమాజంలో సాంకేతిక పరిజ్ఞానం విపరీతంగా పెరిపోతుందన, కాలానికి అనుగుణంగా ఎప్పటికప్పుడు విజ్ఞానంలో మార్పు రావాలని ఆమె కోరారు. తెలంగాణ రాష్ట్రంలో విద్య, ఉద్యోగం ఉపాధి అవకాశాలు ఎక్కువుగా ఉన్నాయని, అటువంటి రాష్ట్రంలో గవర్నర్‌గా పనిచేస్తున్నందుకు తనకు ఎంతగానో గర్వంగా ఉందన్నారు. ఖమ్మంలోని శ్రీ చైతన్య ఎడ్యుకషనల్ సొసైటీ కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల భవిష్యత్‌లో మెడికల్ యూనివర్సిటీగా రూపాంతరం చెందాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ మల్లంపాటి శ్రీధర్, డైరెక్టర్‌లు మల్లంపాటి శ్రీ విధ్య, మల్లంపాటి సాయి గీతిక, ప్రిన్సిపల్ కృష్ణమూర్తి, సీఈఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# రాకాసి ఎండలు...

- భగ్గుమంటున్న భానుడు...
- తల్లడిల్లుతున్న జనం
- నిర్మానుష్యంగా మారిన రహదారులు





కొత్తగూడెం, మే 17 - ప్రభాతవార్త: భానుడు ఉగ్రరూపం దాల్చాడు... ఒకేసారి తన కళ్లు పెద్దవి చేశాడేమో... లేదా ఆకాశానికి పెద్ద రంధ్రం పడటం వల్ల సూర్యుని వేడి ఏకంగా మనపై పడుతుందేమో... అసలు ఏం జరుగుతోంది... అన్నట్లుగా గత వారం రోజులుగా ఉన్న ఎండలు ప్రజలను భయాందోళనకు గురి చేస్తున్నాయి. ఉగ్రభానుడు కన్నెర్ర చేయడంతో ఎండలు మండి పోతున్నాయి. జనం విలవిల్లాడిపోతున్నారు. ఎంత నీళ్లు తాగిన దప్పిక తీరకపోవడంతో శీతల పానీయాల వైపు జనం పరుగులు తీస్తున్నారు. జిల్లాలో గత వారం రోజులుగా ఎండలు దంచి కొడుతున్నాయి. ఉదయం 8 గంటల నుంచే భానుడు తన ఉగ్రరూపం దాల్చుతున్నాడు. భగభగ మండుతున్నాయి. రాకాసి ఎండలు ప్రజలను మరింత భయాందోళనకు గురి చేస్తున్నాయి. రోహిణి కార్తె రాకముందే ఇంత ఎండలు ఉంటే మరి రోహిణి కార్తెలో ఇంకెలా ఎండలు ఉంటాయోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. మద్యాహ్నం సమయంలో అయితే అసలు రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారుతున్నాయి. ఎంత అర్జెంట్ పని ఉన్నా సరే ఉదయం, సాయంత్రం వేళల్లో చేసుకుంటున్నారే తప్ప మద్యాహ్నం అసలు ఇంటి నుంచి బయటికి రావాలంటేనే జనం జంకుతున్నారు. వ్యాపార సముదాయాలు కూడా మద్యాహ్నం సమయంలో మూతపడుతున్నాయి. వేసవి ఎండలకు సరైన గిరాకీలు లేక వెలవెలబోతున్నాయి.

# ఐటీఐలో ప్రవేశాలకు ధరఖాస్తుల ఆహ్వానం

**-మణుగూరు ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ బడుగు ప్రభాకర్**



మణుగూరు, ప్రభాతవార్త, మే 17: తెలంగాణ రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఐల్లో ప్రవేశాల కోసం ఎంప్లాయిమెంట్ అండ్ ట్రైనింగ్ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ధరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా కన్వీనర్, మణుగూరు ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ బడుగు ప్రభాకర్ తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రవేటు ఐటీఐలలో 2023 ఆర్థిక సంవత్సరంలోని ప్రవేశాల కోసం ఈ నెల 17 నుంచి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. మణుగూరు ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో మొత్తం 5ట్రేడ్స్ ఫిట్టర్, ఎలక్ట్రీషియన్, డ్రాఫ్ట్స్ మెన్, సివిల్, డీజిల్‌మెకానిక్, కంప్యూటర్ ప్రోగ్రామింగ్ అసిస్టెన్స్ (కోపా) కోర్సుల్లో ప్రవేశాలు జరుగుతాయన్నారు. వీటిలో ప్రవేశాల కోసం కనీసం 10వ తరగతి పాసై ఉండాలని తెలిపారు. కనిష్ట వయోపరిమితిగా ఆగస్టు 1వ తేదీ 2023 నాటికి 14సంవత్సరాలు నిండి ఉండాలన్నారు. గరిష్ట వయోపరిమితికి ఎటువంటి నిబంధనలు లేవన్నారు. అర్హత గత విద్యార్థులు ఈ నెల 17వ తేదీ నుంచి జూన్ 10వ తేదీలోగా ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. తమ ఒరిజినల్ సర్టిఫికెట్లను ఆన్‌లైన్‌లో స్కాన్‌చేసి అప్‌లోడ్ చేయాలన్నారు. రాష్ట్రంలోని అన్ని ఐటీఐలకు కేవలం ఒక్క ధరఖాస్తు మాత్రమే చేయాలన్నారు. మీకు ఇచ్చిన ఆప్షన్స్‌లో ఎన్ని ఐటీఐలకు ఎన్ని కోర్సులకైనా ఆప్షన్స్ ఇవ్వడం ద్వారా సీటు తప్పకుండా పొందే అవకాశం ఉంటుందన్నారు. సర్టిపికేట్ల వెరిఫికేషన్ కోసం సమీపంలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో ఆప్షన్ పెట్టుకోవాలని తెలిపారు. పూర్తి వివరాలకు ప్రభుత్వ వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ ధరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు.

## తెలంగాణ ప్రజలను మాటలతోనే మభ్యపెడుతున్న బిఆర్ఎస్ ప్రభుత్వం

**-పినపాక నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కనితి కృష్ణ**



బూర్గంపహాడ్ ప్రభాతవార్త: బూర్గంపహాడ్ మండలం, కృష్ణసాగర్ పంచాయతీ దేవయ్య గుంపు గ్రామంలో పర్యటించిన బూర్గంపహాడ్ మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు దుర్గంపూడి కృష్ణారెడ్డి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కనితి కృష్ణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కనితి కృష్ణ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ. తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసింది బిఆర్ఎస్ పార్టీ. అప్పులు తప్ప అభివృద్ధి కనిపించడం లేదు. రానున్న కాలంలో తెలంగాణకు అప్పు ఇచ్చే పరిస్థితి కూడా లేకుండా చేసిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానికే చెల్లుబాటు అవుతుంది. ఈ బిఆర్ఎస్ ప్రభుత్వానికి ఓటుతోనే బుద్ధి చెప్పాలని కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.500లకే గ్యాస్ సిలిండర్ ఇవ్వబడుతుంది. అభివృద్ధి ఫలాలు కాంగ్రెస్‌తోనే సాధ్యమని, కాంగ్రెస్ పార్టీ మాటలతో పూటలు గడవదని చేతలతో చూపిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మడకం దేవయ్య, మడక మోజస్, మడివి గంగయ్య యువకులు పాల్గొన్నారు.

## బిఎస్పి పార్టీలో చేరి ఆత్మగౌరవ రాజ్యాధికార ఉద్యమంలో భాగ్యస్వాములు కండి

**-బిఎస్పి జిల్లా ఇన్చార్జ్ తడికల శివకుమార్**



చర్ల ప్రభాతవార్త: ఎస్టీ, ఎస్సీ, బీసీ, మత మైనార్టీ ప్రజలు బిఎస్పిని బలపర్చాలని, రాజకీయ అధికార, ఆత్మ గౌరవ ఉద్యంలో భాగస్వాములు కావాలని బీఎస్పీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇన్చార్జ్ తడికల శివకుమార్ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన మీడియాకు ప్రకటన తెలియజేస్తూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ చేస్తున్న బహుజన రాజ్యాధికార ఉద్యమం ఫలితం దిశగా మారుతోందని, వేలాదిగా బహుజన ప్రజలు పార్టీలో పని చేయడానికి ఆసక్తి చూపిస్తున్నారని, ఈసారి బహుజన సర్కారేనని ముక్తకంఠంలో ప్రతిధ్వనిస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ, అవినీతి, అరాచక పాలనకు తెరదించి నిజాయితీ పరుడైన డాక్టర్ ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్‌కు అధికార పగ్గాలు ఇచ్చేందుకు సిద్ధమవుతున్నారని అన్నారు. ఉద్యమ నేలపై మరో ఉద్యమం ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో నడుస్తోందని, అందరూ అందులో భాగ్యస్వాములు రాజ్యాధికారం సాధించి ఆత్మగౌరవం సాధించాలని అన్నారు.

# టైమింగ్స్ మార్చాలి

**-మణుగూరు ఏరియా ఐఎన్‌టీయూసీ బ్రాంచి ఉపాధ్యక్షులు వెలగపల్లి జాన్**

మణుగూరు, ప్రభాతవార్త, మే 17:



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో సుమారు 50 డిగ్రీలకు పైగా తీవ్రమైన ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయని కార్మికుల ఆరోగ్య దృష్ట్యా షిఫ్టు టైమింగ్స్ మార్చాలని మణుగూరు ఏరియా ఐఎన్‌టీయూసీ బ్రాంచి ఉపాధ్యక్షులు వెలగపల్లి జాన్ అన్నారు. ఆయన బుధవారం పీవీ కాలనీలోని ఐఎన్‌టీయూసీ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. యాజమాన్యం వెంటనే వేసవి రక్షణ చర్యలను చేపట్టాలని, షిఫ్టు టైమింగ్స్ మార్చాలని అన్నారు. ముఖ్యంగా పీకేఓసీ, కేసీహెచ్‌పీ, మణుగూరు ఓసీ చెక్‌పోస్టుల వద్ద విపరీతమైన దుమ్ము, దూళీ కారణంగా వాహనాలు కనబడే పరిస్థితి లేదన్నారు. ఆయా గనుల రహదారులపైన వాటర్ స్ప్రే నామమాత్రంగానే ఉంటుందని సరైన రెస్ట్ షెల్టర్లు లేవన్నారు. ఫస్ట్ షిఫ్టు టైమింగ్స్ మధ్యాహ్నం 12 గంటల వరకు రెండో షిఫ్టు సాయంత్రం 4 గంటల తరువాత మొదలయ్యేట్లు యాజమాన్యం చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఇప్పటికే షిఫ్టు టైమింగ్స్ మార్పు చేయాలని కోరుతూ సింగరేణి యాజమాన్యానికి ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ బి.జనక్‌ప్రసాద్ వినతి పత్రం అందజేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో టి.పెద్దనాగయ్య, బీ.రాజలింగు, కృష్ణచైతన్య పాల్గొన్నారు.

## భద్రాద్రి రామయ్యకు భారీగా విరాళాలు

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారికి బుధవారం భారీగా విరాళాలు సేకరించారు. భద్రాద్రికొత్తగూడెం జిల్లా కొత్తగూడెంకు చెందిన సాయిలక్ష్మణ్‌రావు, నాగకమల దంపతులు దేవస్థానం ఆద్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి రూ.50వేలు, గోశాలకు రూ.50వేలు మొత్తం ఒక లక్ష రూపాయలను దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవికి అందజేశారు. అదేవిధంగా కొత్తగూడెంకు చెందిన రాజ్యలక్ష్మీ దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి రూ.1లక్షల విరాళాన్ని సమర్పించారు. బుధవారం శ్రీస్వామి వారి దర్శనార్థమై విచ్చేసిన వీరు దర్శనానంతరం ఈ విరాళాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా దేవస్థాన ప్రాంగణంలోని అనుబంధ ఆలయమైన శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదపండితులు వేదాశీర్వచనం అందజేసి తీర్థప్రసాదాలు వితరణ గావించారు.

## అగ్నిబాధిత కుటుంబాలకు రెడ్‌క్రాస్ చేయూత

దుమ్ముగూడెం, ప్రభాతవార్త : దుమ్ముగూడెం మండలంలోని పెద్ద కమలాపురం గ్రామంలో ఇటీవల అగ్నిప్రమాదం సంబవించి సర్వం కోల్పోయిన కంగాల నాగరాజు, కంగాల వీరయ్య కుటుంబాలకు భద్రాచలం రెడ్‌క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో చేయూతనందించారు. తూరుబాక గ్రామంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో ఒక్కొక్క కుటుంబానికి రూ.12వేల విలువ చేసే నిత్యావసర సరుకులు రెడ్‌క్రాస్ ప్రతినిదులు అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎల్.కాంతారావు, పీ.దేశప్ప, సుధాకర్‌రెడ్డి, చావా లక్ష్మీనారాయణ, పీ.వెంకట్‌రెడ్డి, పీ.రాజారెడ్డి, ఏ.జగదీష్, సిద్దులు, బోనగాల లింగయ్య, ఎల్.ఎం.బీ.సూర్యనారాయణ, గొంది నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపరితల గనిలో ఉత్పత్తి సామర్థ్యంను పెంచాలి

## సమీక్షలో సింగరేణి డైరెక్టర్ శ్రీనివాస్

భూపాలపల్లి, మే17, ప్రభాతవార్త

భూపాలపల్లి ఏరియాలోని కేటికే ఓసీపీ 03 గనిలో ఉత్పత్తి సామర్థ్యంను పెంచుటకు చర్యలు చేపట్టాలని సింగరేణి డైరెక్టర్ ఆపరేషన్స్ ఎన్వికే శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. భూపాలపల్లి ఏరియా జీఎం కార్యాలయంలో జీఎం బళ్లారి శ్రీనివాసరావు, జీఎం సిపిపి సిహెచ్ నరసింహారావు, ఇతర అధికారులతో డైరెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ కాంట్రాక్ట్ పద్ధతిలో కేటికే 8వ గనిలో రోజుకు 1000 టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయాల్సి ఉండగా గుత్తేదారు సింగరేణి సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను చేరుకునేందుకు



అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని సూచించారు. రానున్న రోజులలో వర్షాకాలానికి అనుగుణంగా బొగ్గు ఉత్పత్తి, రవాణా ప్రక్రియలు ఆగకుండా సజావుగా సాగే విధంగా ఇప్పటి నుండే ప్రణాళికలను రూపొందించుకోవాలని సూచనలు చేశారు. ప్రమాదాల నివారణకు సేఫ్టీ మేనేజ్‌మెంట్ ప్లాన్ అమలు పరుచుకుంటూ ప్రమాదరహిత బొగ్గు ఉత్పత్తికి కృషి చేయాలని కోరారు. భూగర్భ గనుల నుండి బొగ్గును వెలికితీసిన అనంతరం ఇసుకను నింపటం కోసం ప్రత్యేకంగా టెండర్ ఇవ్వటం జరిగిందని, ఇసుక తయారీతోపాటు రవాణా విషయంలో జాప్యం జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమీక్షలో ఏజీఎం రామలింగం, టి వెంకట్రామిరెడ్డి, రాజశేఖర్ హాజరు అయినట్లు అధికార ప్రతినిధి అజ్మీర తుకారాం తెలిపారు.

## నడికూడలో నూతన ఏటిఎమ్ సేవలు ప్రారంభం

నడికూడ,ప్రభాతవార్త:



నడికూడ మండల కేంద్రంలో హిటాచి వారి ఏటిఎమ్ సేవలు బుధవారం నుండి ప్రారంభమయ్యాయి. నడికూడ బస్టాండ్ వద్ద కొత్తగా ఏర్పడిన ఏటిఎమ్ సెంటర్‌ను స్థానిక సర్పంచ్ ఊర రవిందర్ రావు ప్రారంభించారు. నూతనంగా ఏర్పడిన నడికూడ మండల కేంద్రంలో బ్యాంకింగ్,ఏటిఎమ్ సేవలు అందుబాటులో లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నందున ఇపుడు హిటాచి వారి ఏటిఎమ్ సేవలు ప్రారంభమవడం శుభపరిణామం అన్నారు. 24 గంటలు సేవలు అందుబాటులో ఉంటాయని వినియోగదారులు ఉపయోగించుకోవాలని నిర్వాహకులు కొనిశెట్టి మునిందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నడికూడ మండల అధ్యక్షుడు దుర్శెట్టి చంద్రమౌళి, హుజురాబాద్ నియోజక వర్గం బీఆర్ఎస్ నాయకులు తక్కళ్ళపల్లి సత్యనారాయణ రావు, సంగని వేణు, నెవరుగొమ్ముల ప్రభాకర్‌రావు, నాగమల్ల ప్రణయ్, ఫణీంద్ర, శ్రీధర్, అశోక్, ఉప్పులు కుమార్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రెండవసారి ప్రకాష్‌రెడ్డికి పదవి

భూపాలపల్లి, మే17, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా అయిత ప్రకాష్‌రెడ్డిని కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం నియమించింది. ఈ మేరకు నియామకపు ఉత్తర్వులను రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జీ కేసి వేణుగోపాల్ ఉత్తర్వులను జారీ చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులుగా కొనసాగుతున్న అయిత ప్రకాష్‌రెడ్డికి మరో మారు రెండవ సారి డీసీసీ అధ్యక్ష పదవిని కట్టబెట్టారు. జిల్లాలో పార్టీ బలోపేతంతో పాటు పార్టీ అధిష్ఠానం సూచనల మేరకు, రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై అనేక కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. దీంతో గుర్తించిన అధిష్ఠానం రెండవ సారి జిల్లా అధ్యక్ష పదవికి ఎంపిక చేసింది. తన నియామకంకు సహకరించిన టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, మాజీ మంత్రి, మంథని ఎంఎల్ఏ దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, భూపాలపల్లి నియోజక వర్గ ఇంచార్జీ గండ్ర సత్యనారాయణరావులకు అయిత ప్రకాష్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో పార్టీ అధిష్ఠానం రెండవ సారి డీసీసీ అధ్యక్ష పదవిని కట్టబెట్టినందున పార్టీని జిల్లాలో ముందుకు తీసుకుపోయేందుకు కృషి చేస్తానని ప్రకటించారు. అదే విధంగా రెండవ సారి డీసీసీ అధ్యక్షుడుగా ఎన్నికైన అయిత ప్రకాష్‌రెడ్డిని జిల్లా ఉపాధ్యక్షుడు, ఉమ్మడి రాష్ట్రాల ఐఎన్‌టియుసి ప్రచార కార్యదర్శి పసునూటి రాజేందర్, ప్రధాన కార్యదర్శి అజ్మీర జంపయ్య, వెన్నపురెడ్డి మహేష్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్, ఉపాధ్యక్షుడు బేతెల్లి మధుకర్‌రెడ్డి, ఐఎన్‌టియుసి భూపాలపల్లి బ్రాంచి వైస్ ప్రసిడెంట్ జోగ బుచ్చయ్యతో పాటు బ్రాంచి కమిటీ శుభాకాంక్షలు తెలిపారు.

## సీఐటీయు నూతన బ్రాంచి కమిటీ ఎన్నిక

భూపాలపల్లి, మే17, ప్రభాతవార్త

సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయు) భూపాలపల్లి బ్రాంచి కమిటీ ఎన్నిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు సమక్షంలో బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బ్రాంచి కమిటీ అధ్యక్షులుగా తొగరి శ్రీనివాస్, కార్యదర్శిగా కంపేటి రాజయ్య, కోశాధికారిగా ఏసుబాబు, వైస్ ప్రసిడెంట్‌గా వంగాల రామస్వామి, కమిటీ సభ్యులుగా కించ రాము, గురవయ్య, ఎం లక్ష్మణ్, ఎస్ రాములు, పి స్వేత, ఉమారాణి, కంప అయిలయ్య తో పాటు 11 మందితో కార్యవర్గంను ఎన్నుకున్నారు.

## సీఎం కప్ విజేతలకు బహుమతుల ప్రధానం

భూపాలపల్లి, మే17, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సీఎం కప్ 2023 విజేతలకు బుధవారం బహుమతులను ప్రధానం చేశారు. పట్టణంలోని బిఆర్ అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించిన పలు క్రీడలలో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులను అందజేశారు. ఈకార్యక్రమంలో భూపాలపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్ధూ, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, తహసీల్దార్ ఎండి ఇక్బాల్, ఎంపిపి మండల లావణ్యవిద్యాసాగర్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు మేకల మల్లేష్, పానుగంటి శ్రీనివాస్, సింగరేణి స్పోర్ట్స్ సూపర్‌వైజర్ పర్స శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ అధికారికి సన్మానం

భూపాలపల్లి, మే17, ప్రభాతవార్త



సింగరేణి జీఎం సీపీపీగా విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ చేస్తున్న సిహెచ్ నర్సింహారావును బుధవారం భూపాలపల్లి ఏరియా యాజమాన్యం ఘనంగా సన్మానించారు. సింగరేణి కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో జీఎం సీపీపీ సిహెచ్ నర్సింహారావు దంపతులను సింగరేణి డైరెక్టర్ ఆపరేషన్స్ ఎన్వికే శ్రీనివాస్, ఏరియా జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు అధ్యక్షతన సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సింగరేణిలో పలు పదవులను నిర్వహించి సింగరేణి అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన నర్సింహారావు శేష జీవితం ఆనందమయంగా ఉండాలని పలువురు కోరారు. ఈ కార్యక్రమంలో సింగరేణి అధికారులు బండి వెంకటయ్య, ఎన్‌రామలింగం, జోతి, జిఎల్ ప్రసాద్, ఎన్‌వీరావు, అజ్మీర తుకారాం, రాజగోపాల్, డాక్టర్ పద్మజ, సురేఖ, కృష్ణప్రసాద్, రజని, మహ్మద్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## విత్తన దుకాణాలపై టాస్క్‌ఫోర్స్ అధికారుల తనిఖీ

భూపాలపల్లి, మే17, ప్రభాతవార్త



భూపాలపల్లి పట్టణంలోని పలు విత్తన విక్రయ దుకాణాలపై బుధవారం జిల్లా టాస్క్‌ఫోర్స్ అధికారులు తనిఖీలు చేపట్టారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, పోలీస్ శాఖ ఉన్నతాధికారుల సూచనల మేరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా టాస్క్‌ఫోర్స్ సీఐ పులి వెంకట్ ఆధ్వర్యంలో అధికారులు పట్టణంలోని పలు దుకాణాలను పరిశీలించారు. ఈ తనిఖీలో విత్తనాలు, బిల్లులు తదితర వివరాలను దుకాణ యజమానుల నుండి వివరాలు సేకరించారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసే క్రమంలో నాణ్యత ప్రమాణాలు ఉన్నాయే లేవో చూసి తీసుకోవాలని, తప్పనిసరిగా బిల్లులను తీసుకోవాలని సూచించారు.

## మృత కుటుంబానికి చెక్ పంపిణీ

భూపాలపల్లిరూరల్, మే17, ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులను ఎల్లవేళలా పార్టీ అండగా ఉంటుందని టీపీసీసీ సభ్యులు గండ్ర సత్యనారాయణరావు అన్నారు. కాంగ్రెస్ పార్టీ క్రియాశీల సభ్యత్వం కలిగి ఉన్న కమలాపూర్ గ్రామానికి చెందిన తాళ్లపల్లి సారయ్య ప్రమాదవశాత్తు చనిపోయాడు. కాగా ఇటీవల కాంగ్రెస్ పార్టీ హైదరాబాద్‌లో జరిగిన యువ సంఘర్షణ సభలో చెక్‌లను అందజేశారు. కాగా అట్టి చెక్‌ను బుధవారం కుటుంబ సభ్యులకు గండ్ర సత్యనారాయణరావు రూ. 2 లక్షల చెక్‌ను అందజేయటం జరిగింది. మండల పార్టీ అధ్యక్షుడు సుంకరి రాంచంద్రయ్య, తోట సంతోష్, అంబాల శ్రీనివాస్, స్వామి, రమేష్, రంజిత్ పాల్గొన్నారు.

## పోలీసుల తీరుపై బాధితుడు నిరసన

భూపాలపల్లిరూరల్, మే17, ప్రభాతవార్త



రిజిస్ట్రేషన్ చేసుకున్న ఇంటిని తనకు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని, ఈ విషయంలో పోలీసులను ఆశ్రయిస్తే తనకు న్యాయం చేయటం లేదని పట్టణంకు చెందిన కట్కూరి రాజనర్సు అలియాస్ సురేష్ అంబేద్కర్ సెంటర్ వద్ద బుధవారం నిరసన చేపట్టారు. అంబేద్కర్ సెంటర్ వద్ద వినూత్నంగా యోగ ఆసనాలు వేస్తూ నిరసన చేపట్టగా భూపాలపల్లి ఎస్ఐ ప్రశాంత్ అక్కడికి చేరుకుని అతనిని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కాగా పట్టణంలోని హనుమాన్ నగర్‌లోకు చెందిన కట్కూరి రాజనర్సు అలియాస్ సురేష్ కొంత కాలం క్రితం రాజీవ్‌నగర్‌కు చెందిన మిట్టపల్లి కుమారస్వామి వద్ద ఇంటిని కొనుగోలు చేసుకోని రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో ఇంటిని స్వాధీనం చేయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నందున పోలీస్ స్టేషన్‌కు వెళ్లి పిర్యాదు చేస్తే తనకు సహకరించటం లేదని ఆరోపిస్తూ ఈ నిరసన కార్యక్రమంను చేపట్టినట్లు బాధితుడు రాజనర్సు తెలిపారు. ఇదిలా ఉండగా ఇరువురు ఒకరిపై ఒకరు పిర్యాదు చేసుకోగా వారి ఇరువురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ప్రశాంత్ తెలిపారు.

## టీబీజీకేఎస్ వైస్ ప్రసిడెంట్ దళితులకు ఇవ్వాలి

భూపాలపల్లి, మే17, ప్రభాతవార్త



తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం భూపాలపల్లి బ్రాంచి వైస్ ప్రసిడెంట్ పదవిని దళితులకు ఇవ్వాలని ఎంహెచ్‌పిఎస్ అనుబంధ సింగరేణి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు గడిపె చక్రపాణి డిమాండ్ చేశారు. భూపాలపల్లి ఏరియాలో 5400 మంది కార్మికులుండగా అందులో 1400 మందికి పైగా దళితులు సింగరేణిలో విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. అదే విధంగా సింగరేణి వ్యాప్తంగా 18 వేల ఓట్లు ఉన్నాయన్నారు. భూపాలపల్లి ప్రాంతంలో దళిత ఉద్యోగులు ఐక్యతగా పనిచేస్తున్నారని, రానున్న సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో మరో మారు టీబీజీకేఎస్ విజయం సాధించాలన్నా, భూపాలపల్లి ఏరియాలో ప్రాతినిధ్య సంఘంగా గెలుపొందాలన్నా దళిత నాయకునికి అట్టి పదవిని ఇవ్వాలని కోరారు. టీబీజీకేఎస్‌లో అపార అనుభవం కలిగిన, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డు గ్రహిత, బెస్ట్ సిటిజన్ ఆఫ్ ఇండియా నేషనల్ అవార్డు గ్రహిత బత్తుల వెంకటేశ్వర్లుకు అట్టి అవకాశం కల్పించాలని అన్నారు. ఇప్పటికే ఈ విషయమై భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి, టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు బి వెంకట్రావు, ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి, వర్కింగ్ ప్రసిడెంట్ కెంగర్ల మల్లయ్యలను కోరటం జరిగిందని గడిపె చక్రపాణి వెల్లడించారు.

# జేకే ఓసీలో భద్రతపై అవగాహన పక్షోత్సవాలు నిర్వహణ

**ఇల్లెందు, ప్రభాతవార్త :** సింగరేణిలో నిర్వహించే భద్రతపై అవగాహన పక్షోత్సవాలు బుధవారం నుంచి ప్రారంభం అయ్యాయి. ఈనెల 31వ తేదీ వరకు ఈ పక్షోత్సవాలు జరుగుతాయి. ఇల్లెందు ఏరియాలోని జేకే-5 ఉపరితలగనిలో ఓపెన్ కాస్ట్ మైన్స్‌లో లైట్ మోటార్ వాహనాలు, వాటి కదలికలు, ఉద్యోగుల రవాణా కోసం ఇతర వాహనాలపై భద్రత అవగాహన పక్షోత్సవాలు అనే అంశంపై ఏరియా రక్షణాధికారి పంజాల శ్రీనివాసు, ప్రాజెక్టు ఆఫీసర్ బొల్లం వెంకటేశ్వర్లు కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మట్లాడుతూ లైట్ మోటార్స్ వాహన డ్రైవర్లు వారికి క్వారీ కేటాయించిన పార్కింగ్ స్థలంలో మాత్రమే పార్కింగ్ చేయాలని, వారు భారీ



వాహనాలు తిరిగే ప్రదేశాలలో లైట్ మోటార్ వెహికిల్స్ నిలుపరాదని, లైట్ మోటార్ వెహికిల్ కొరకు కేటాయించిన రోడ్డులోనే సంచరించాలని, డ్రైవర్లు, వారి వాహనాన్ని ఫిట్‌నెస్‌లో ఉండేలా చూసుకోవాలని, ఎర్రజెండాను అమర్చాలని, డ్రైవర్లు తమ వ్యక్తిగత రక్షణ పరికరాలైన టోపీ, బూట్లు, రేడియం జాకెట్ ధరించాలని, విధులల్లో అప్రమత్తంగా ఉండాలని, నిర్లక్ష్యం వహించరాదని, ఉద్యోగుల రవాణా కోసం అధికారులు తెలిపిన భద్రతా నియమాలను పాటిస్తూ (జీరో హర్మ్) సింగరేణిని సాదించాలని, పని స్థలంలో ఏకాగ్రతతో పని చేయాలని, మన లక్ష్యం ప్రమాద రహిత సింగరేణి అని, రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధనకు కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో గని మేనేజర్ పూర్ణచందర్, ప్రాజెక్టు ఇంజనీర్ చిన్నయ్య, సేఫ్టీ ఆఫీసర్ శివప్రసాద్, డిప్యూటీ మేనేజర్ వి.కిషన్, డీవైపీఎం జి.శ్రీహరి, గుర్తింపు సంఘం ఉపాధ్యక్షుడు ఎస్.రంగనాథ్, అసిస్టెంట్ పిట్ కార్యదర్శి కోటయ్య, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## వేసవి క్రీడా శిక్షణ శిబిరాన్ని సందర్శించిన డీజీఎం పర్సనల్



**ఇల్లెందు, ప్రభాతవార్త :** సింగరేణి ఇల్లెందు ఏరియా 24 ఏరియాలోని రన్స్, గోల్స్ స్టేడియం, జేకే కాలనీలోని సింగరేణి పాఠశాల క్రీడా మైదానంలో సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరాన్ని ఏరియా డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, గౌరవ కార్యదర్శి గుగ్గం శ్రీహరిలు బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు శిక్షకులు నిర్వహిస్తున్న శిక్షణ శిబిరంలో పిల్లలకు అందజేస్తున్నటువంటి అల్పాహారం (స్నాక్స్), ఓఆర్ఎస్ ప్యాకెట్లు, తాగునీటి సౌకర్యాలను పరిశీలించారు. వారు మాట్లాడుతూ సింగరేణి ఉద్యోగుల సంక్షేమంలో భాగంగా వారి పిల్లలకు ఫుట్‌బాల్, బాస్కెట్‌బాల్ క్రీడలలో ఉచిత క్రీడా శిక్షణను 25 రోజులపాటు శిబిరం నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ శిక్షణను నిర్వహించడానికి అనుభవజ్ఞులైన శిక్షకులను నియమించడం జరిగిందని, ఈ అవకాశాన్ని ఉద్యోగుల పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో సీనియరర్ పర్సనల్ అధికారి సాయిస్వరూప్, జైనులాబుద్దీన్, శిక్షకులు పాల్గొన్నారు.

## సీఎం కప్ టోర్నమెంట్ విజేతలకు ధృవ పత్రాలు అందజేత



**టేకులపల్లి,ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని హైస్కూల్ ప్రాంగణంలో గత మూడు రోజులుగా కొనసాగిన సీఎం కప్ 2023 టోర్నమెంట్ బుధవారం ముగియడంతో గెలుపొందిన వారికి ప్రశంస ధృవ పత్రాలను స్థానిక సర్పంచ్ బోడ సరిత చేతుల మీదుగా అందజేశారు. ఈ క్రీడా పోటీలు మొత్తం నాలుగు విభాగాలలో బొమ్మనపల్లి పీఈటీ నరేష్ ఆధ్వరనయంలో నిర్వహించారు. ఈ సీఎం కప్ టోర్నమెంట్‌లో ఖోఖోకు 25మంది క్రీడాకారులు పాల్గొనగా 11మంది, కబడ్డీకి 40మంది పాల్గొన వారిలో 10మంది, వాలీబాల్‌కి 35మంది రాగా వారిలో 9మందిని, అథ్లెటిక్స్ విభాగంలో మొత్తం ఆరు గురురిని మొత్తం 36మందిని మండలం నుండి జిల్లా స్థాయిలో ఈ నెల 22,23,24 తేదీలలో జరిగే పోటీలకు ఎంపిక చేసినట్లు ఎంపీడీవో వీరబాబు, ఎంఈవో రాంసింగ్‌లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీవో గాంధీ, పీఈటీలు,పలు పంచాయతీ కార్యదర్శులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 16 రోజుల పండుగా



**టేకులపల్లి,ప్రభాతవార్త:** మండలంలోని తొమ్మిదోమైలు తండా పంచాయతీలోని తంగేళ్లతండా గ్రామంలో బోడ్రాయి,ముత్యాలమ్మ, అంజేయ స్వామి విగ్రహ ప్రతిష్ట 16 రోజుల పండుగను బుధవారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని గ్రామ కమిటీవారు ఘనంగా నిర్వహించారు. గ్రామంలో దేవతలకు సంప్రదాయంగా గ్రామ కమిటీ వారు నిర్వహించారు.ఆనంతరం అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో టీఎస్ టిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఇస్లావత్ లక్ష్మణ్‌నాయక్ , అజ్మీర వీరునాయక్, గుగులోత్ రవీందర్, ఆంగోత్ రమేష్, ఇస్లావత్ రవినాయక్, సురేష్,శ్యాంలాల్, గ్రామ పెద్దలు శ్రీను, శంకర్, ప్రసాద్, బాలాజీ గ్రామంలోని యువతి, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## తడిచిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలి



**మరిపెడ, మే17, ప్రభాతవార్త:** రైతులు ఎండనకా.. వాననకా.. ఆరుగాలం కష్టపడి పండించిన పంటలు అకాల వర్షంతో తడిసిన వరి ధాన్యాన్ని పూర్తిస్థాయిలో ప్రభుత్వమే కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. బుధవారం మండలంలోని అబ్బాయిపాలెం గ్రామంలో సొసైటి ఆధ్వర్యంలో చేపట్టిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని కాంటా వేసి లారీలలో తరలించకపోవడంతో ఆందోళనకు గురైన రైతులు ప్రధాన రహదారిపై ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సొంత వాహనాల్లో మిల్లుకు తీసుకెళ్తే 10కెజిల కటింగ్ పేరుతో దోపిడి చేస్తున్నారన్నారు. జాతీయ రహదారిపై ముళ్లకంచలు వేసి రోడ్డు దిగ్బంధం చేసిన స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సిఎం డౌన్‌డౌన్ అంటూ నినాదాలు చేశారు. వరి ధాన్యానికి నిప్పు పెట్టి నిరసన వ్యక్తం చేవారు. భారీగా వాహనాలు నిలిచిపోవడంతో పోలీసులు వచ్చి రైతులకు సర్దిచెప్పి ముళ్లకంపలను తొలగించి రోడ్డు క్లియర్ చేశారు. అధికారులతో మాట్లాడి న్యాయం చేస్తామని పోలీసులు చెప్పడంతో ఆందోళన విరమించారు.




## ఇల్లెందులో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్



**ఇల్లెందు, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలతో ఇల్లెందు పట్టణంలో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ సూచనలతో బుధవారం నుంచి పట్టణంలో ప్రారంభిస్తున్నట్లు మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు తెలిపారు. ముందుగా ఒకటి, రెండు వార్డుల్లో పారిశుద్ధ్య కార్మికులు స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావుతో పాటు కమీషనర్ అంకుషావలి దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. వారు మాట్లాడుతూ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. పట్టణ పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఎట్టి పరిస్థితుల్లో చెత్తను బయట వేయరాదని, వేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పారిశుద్ధ్య కార్మికుల శ్రమ వృధా కానీయొద్దని కోరారు. కార్యక్రమంలో ఒకటో వార్డు కౌన్సిలర్ వార రవి, రెండో వార్డు కౌన్సిలర్ కటకం పద్మావతి, ఏఈ శంకర్, శానిటరీ ఇన్స్‌స్పెక్టర్ రాధాకృష్ణ, మున్సిపల్ జవాన్లు, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## విశాఖపట్టణం గిరిజన సదస్సుకు రండి



**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త :** విశాఖపట్టణంలో ఈనెల 21న జరిగే ఆదివాసీ గిరిజన సదస్సుని విజయవంతం చేయాలని కోరుతూ కొమరారం పంచాయతీలోని కుంజావారిగుంపు, చింతలగుంపు గ్రామాల్లో గోడ పత్రికల్ని బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు మోతీలాల్ మాట్లాడు తూ కేంద్రంలో మోదీ ప్రభుత్వం అభివృద్ధి పేరుతో గిరిజనులను అడవి నుంచి పంపివేసి అడవి సంపదను, ఖనిజ సంపదను అంబానీ, ఆధాని ఆశీస్ మిట్టల్‌లకు కట్టబెడుతూ దేశ మూల వాసులైన గిరిజనులను అడవి నుంచి బలవంతంగా బయటకు పంపే కుట్ర చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ హక్కుల రక్షణ కోసం తమ జాతి మనుగడ కోసం తమపై దోపిడీ, దౌర్జన్యం దాడులకు వ్యతిరేకంగా మా భూమిపైన, సంపదలపైనా, జల్, జమీన్, జంగల్‌పై తిరిగి హక్కుల సాధన కోసం జరుగుతున్న పోరాటాలకు ఆదివాసీ ఉద్యమంకు ఉపయోగపడే విధంగా ఈనెల 21న విశాఖలో జరుగు ఆదివాసీ జాతీయ సదస్సును విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మాలు, జోగా కృష్ణ, బుర్రి ప్రవీణ్, ముత్యాలు, పాపయ్య, నర్సయ్య, భద్రయ్య, నాగేశ్వరరావు, ముడిగ సురేష్, ఎర్రయ్య, రాములు, సమ్మలు పాల్గొన్నారు.

# సిపిఐ ప్రజాగర్జనను జయప్రదం చేయాలి: కూనంనేని

**మహబూబాబాద్ నెహ్రుసెంటర్, మే17, ప్రభాతవార్త:** కొత్తగూడెంలో జూన్ 4న లక్షమందితో ప్రజాగర్జనను తలపెట్టామని ప్రజలు అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. బుధవారం వీరభవన్‌లో తమ్మెర విశ్వేశ్వర్‌రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో 119 నియోజకవర్గాల్లో నడుస్తున్న ఇంటింటికి సిపిఐ కార్యక్రమం ముగింపు సందర్భంగా ప్రజాగర్జనను తలపెట్టినట్లు చెప్పారు. బిజెపికి కర్ణాటక ఎన్నికలతో కాలం చెల్లిందని రానున్న సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి ఓటమి ఖాయమైందన్నారు. రానున్న కాలంలో సిపిఐ మరిన్ని పోరాటాలు నిర్మిస్తుందన్నారు.

# మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే మెచ్చా

- ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి -ఎనిమిది గ్రామాల్లో సిసి రోడ్లు ప్రారంభించిన ఎమ్మెల్యే మెచ్చా





*అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:*
స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు వరుసగా మూడో రోజు మండలంలో పర్యటించి మరో 8 గ్రామాల్లో నిర్మించిన సిసి రోడ్లను బుధవారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. మండలంలోని నారంవారిగూడెం, నారంవారిగూడెం కాలనీ, పాత అల్లిగూడెం, పేరాయిగూడెం, గుర్రాలచెరువు, మొద్దులగూడెం గ్రామాల్లో స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి రూ.82లక్షల వ్యయంతో పోసిన సిసి రోడ్లను ప్రారంభించారు. ఈ క్రమంలో ముందుగా పాత్రికేయుడు దిలీప్‌ఖన్నా పెద్ద కుమార్తె జయకీర్తి పుట్టిన రోజు వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే చిన్నారిని ఆశీర్వదించారు. అనంతరం గ్రామాల్లో సిసి రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే ఆయా ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఒకపక్క ఎండలు మండుతున న్నప్పటికి ప్రజలు తెలుపుతున్న సమస్యలను శ్రద్ధగా విని వాటికి పరిష్కార మార్గాలపై ఎమ్మెల్యే దృష్టి పెట్టారు. కొన్ని సమస్యలను వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారానికి సుగుమం చేశారు. అనంతరం అశ్వారావుపేట పట్టణంలో జిఓ 5జిని ఎమ్మెల్యే మెచ్చా లాంచనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి చిన్నంశెట్టి వరలక్ష్మి, ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, వైస్ ఎంపిపి ఫణీంద్ర, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, అధికారులు, బిఆర్ఎస్ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## పేటలో జనసేన పార్టీ ప్రచార పోస్టర్ ఆవిష్కరణ



*అశ్వారావుపేట రూరల్, మే 17 ప్రభాతవార్త:*
నియోజకవర్గ కేంద్రమైన అశ్వారావుపేటలో గడప గడపకు జనసేన పార్టీ ప్రచార పోస్టర్‌ను ఆవిష్కరించారు. బుధవారం స్థానిక పాత మండల పరిషత్ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో అశ్వారావుపేట నియోజకవర్గ కోఆర్డినేటర్ డేగల రామచంద్రరావు పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. ప్రతీ మండలంలోని ప్రతీ గ్రామంలో జనసేన పార్టీని బలోపేతం చేసేందుకు గాను రానున్న రోజుల్లో పూర్తిస్థాయిలో జనాల్లోకి తీసుకువెళ్ళడమే లక్ష్యంగా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. గడప గడపకు తిరుగుతూ పార్టీ గుర్తు అయినటువంటి గాజుగ్లాస్ గుర్తును ప్రజల్లోకి తీసుకువెళ్ళనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వినోద్, రాజేష్, లింగిశెట్టి కుమార్ స్వామి, దామెర బాబి, రాజా, నాగు, రామకృష్ణ, రవీంద్ర, ఉప్పల మల్లిఖార్జునరావు, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి విజేతలకు బహుమతులు పంపిణీ

*దమ్మపేట, మే 17 ప్రభాతవార్త:*
మండల స్థాయిలో జరుగుతున్న సిఎం కెసిఆర్ 2023 క్రీడా పోటాలు ఉత్సాహంగా జరిగాయి. రెండు రోజుల పాటు జరిగిన పోటీలకు మండలంలోని పలు ప్రాంతాలకు చెందిన యువత అధిక సంఖ్యలో కబడ్డీ, వాలీబాల్, అథ్లెటిక్స్, ఖోఖో పోటీలలో పాల్గొని తమ ప్రతిభను కనబర్చారు. కాగా ఇట్టి పోటీలలో వాలీబాల్ ప్రధమ బహుమతి పట్వారిగూడెం టీం గెలుపొందగా అట్టి టీమ్‌కు రూ.10,116ల నగదు బహుమతిని జెడ్పీటిసి పైడి వెంకటేశ్వరావు సహకరాంతో అందజేశారు. వాలీబాల్‌లో ద్వితియ బహుమతిని పార్కెలగండి గెలుపొందగా రూ.7,116లను ఎంపిపి సోయం ప్రసాద్ అందజేశారు. కబడ్డీ మొదటి బహుమతిని దమ్మపేట జట్టు గెలవగా మండలంలోని సర్పంచ్‌ల సంఘం తరపున రూ.10,116ల నగదు బహుమతిని అందజేశారు. కబడ్డీ ద్వితియ స్తానంలో నాగుపల్లి టీఎం రూ.7,116లను దారా మల్లిఖార్జునరావు, దారా యుగంధర్, సోయం ప్రసాద్‌ల సహకారంతో అందజేశారు. వైస్ ఎంపిపి దారా మల్లిఖార్జునరావు షీల్డ్స్‌ను అందజేశారు. మండల స్థాయిలో విజయం సాధించిన వారు జిల్లా స్థాయిలో జరిగిఏ సిఎం కెసిఆర్ టోర్నమెంట్‌లో పాల్గొననున్నారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ స్వామి, ఎంపిడిఓ నాగేశ్వరరావు, ఎంపిఓ డి రామారావు, బిఆర్ఎస్ నాయకులు దొడ్డాకుల రాజేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.



## ముగిసిన సిఎం కెసిఆర్ కప్ పోటీలు



*అశ్వారావుపేట రూరల్, మే 17 ప్రభాతవార్త:*
గత మూడు రోజులుగా జరుగుతున్న సిఎం కెసిఆర్ కప్ టోర్నమెంట్ పోటీలు బుధవారంతో ముగిసాయి. కాగా ముగింపు రోజు విజేతలకు స్థానిక ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి చేతుల మీదుగా విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి కెసిఆర్ కప్ పోటీలను మూడు రోజులుగా నిర్వహించడం జరిగిందని అన్నారు. మండల స్థాయిలో అథ్లెటిక్స్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, ఫుట్‌బాల్, లాంగ్‌జంప్ ఆటల పోటీలలో గెలిచిన వారికి ఆయన అభినందనలు తెలుపుతూ సర్టిఫికెట్‌లను అందజేశారు. మండల స్థాయిలో కనబర్చిన ప్రతిభను జిల్లా స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో ఆడి గెలిచి సిఎం కెసిఆర్ కప్‌ను అశ్వారావుపేటకు తీసుకురావాలన్నారు. మన మండలానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి చిన్నంశెట్టి వరలక్ష్మి, ఎంపిడిఓ శ్రీనివాసరావు, ఎంపిఓ సీతారామరాజు, ఎంఇఓ కృష్ణయ్య, ఆర్‌అండ్‌బి ఎఇ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## సాదా సీదాగా సర్వసభ్య సమావేశం

- గైర్హాజరైన పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు



*అన్నపురెడ్డిపల్లి, మే 17, ప్రభాతవార్త*
మండల సర్వసభ్య సమావేశం బుధవారం మండల కేంద్రంలోని రైతువేదికలో సాదా సీదాగా జరిగింది. ఈ సమావేశానికి పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు గైర్హాజరయ్యారు. యంపిపి సున్నం లలిత ఆధ్వర్యంలోజరిగిన ఈ సమావేశంలో హాజరయిన అధికారులు ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. ఈ సందర్భంగా మండలవ్యాప్తంగా పదవ తరగతి ఉత్తీర్ణతా ఫలితాలపై మండల విద్యాశాఖాధికారిని ప్రశ్నించగా గత రెండు సంవత్సరాలుగాకరోనా కారణంగా విద్యార్థులలో నైపుణ్యం తక్కువగా ఉందని, దానికి తోడు ఉపాధ్యాయుల లోపంపై నివేదిక తయారుచేసి ఉన్నతాధికారులకు పంపనున్నట్లు తెలియజేశారు. అనంతర ం ఆర అండ్ బి ఏఈ మాట్లాడుతూ మండల కేంద్రానికిసెంట్రల్ లైటింగ్, డ్రైనేజ కొరకు 5 కోట్ల రూపాయలు మంజూరయ్యాయని, టెండర్ల అనంతరం పనులు ప్రార ంభించనున్నట్లుతెలియజేశారు. ఈ సమావేశంలో యంపిడిఓ అన్నపూర్ణ, తహశీల్దార్ భద్రకాళి, యంపిటిసిలు సీతాయహాలక్ష్మి, కూరంవెంకటలక్ష్మి, కాకా సీత, కోఆప్షన్ సభ్యులు బుడేన్, పలువురు అధికారులు, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

### గ్రంథాలయాన్ని సందర్శించిన సంస్థ చైర్మన్ మల్లికార్జున్‌రెడ్డి

*దేవరకొండ,17మే, ప్రభాతవార్త:*
దేవరకొండ శాఖ గ్రంథాలయాన్ని నల్లగొండ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న విద్యార్థులను సమస్యల గురించి,సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు.అనంతరం గ్రంథాలయ రికార్డులను పరిశీలించారు. గ్రంథాల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ప్రతి విద్యార్థి బాగా కష్ట పడి చదవాలన్నారు.గ్రంథాలయానికి కావల్సిన పుస్తకాలు

## క్రీడాకారులకు ప్రశంసా పత్రాలు



*అన్నపురెడ్డిపల్లి, మే 17, ప్రభాతవార్త*
గత మూడు రోజులుగా మండల కేంద్రంలోని సాంఘీక సంక్షేమ గురుకుల కళాశాల ప్రాంగణంలో జరుగుతున్నసియ ం కప్ క్రీడా పోటీలు బుధవారంతో ముగిసాయి. పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు యంపిడిఓ అన్నపూర్ణఆధ్వర్యంలో యంపిపి లలిత రైతువేదికలో ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూఆటలకు ఊతమిచ్చి యువతను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో తెలంగాణా ప్రభుత్వం ఈ క్రీవా పోటీలనునిర్వహించిందని, గెలుపొందిన క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో జరిగే క్రీడా పోటీలలో పాల్గొని మండలానికి పేరుతీసుకు రావాలని కోరారు. ఈ క్రీడలు విజయవంతంగా ముగియటానికి సహకరించిన ప్రజా ప్రతినిధులకు, అధికారులకుప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ భద్రకాళి, విద్యాశాఖాధికారి సత్యనారాయణ,సర్పంచ్‌లు, కార్యదర్శులు, పిఇటీలు పాల్గొన్నారు.

### వరిధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

*దేవరకొండ,17మే, ప్రభాతవార్త:*
రైతులను ఇబ్బందులకు గురిచేయకుండా వరిధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని సిపిఐ జాతీయ కౌన్సిల్ సభ్యులు పల్లా వెంకట్‌రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలో తూం బుచ్చిరెడ్డి అధ్యక్షతన జరిగిన సిపిఐ నియోజకవర్గ సమావేశంలో మాట్లాడారు.ఇప్పటికే అకాల వర్షాలతో వరి పంటలు దెబ్బతినడంతోపాటు ,ధాన్యం తడిసి రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న తరుణంలో కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న మిల్లర్లు, అధికారలపై ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. అదేవిదంగా రంగు మారి తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించి కొనుగోలు వేగవంతం చేయాలన్నారు. వడగండ్ల వర్షాలకు నష్టపోయిన రైతులకు ఎకరానికి 30వేల రూపాయలు ఇచ్చి ,పంటభీమా అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## పంచాయతీ నూతన కార్యదర్శిగా ప్రవీణ్ కుమార్



*దమ్మపేట, మే 17 ప్రభాతవార్త:*
దమ్మపేట గ్రామ పంచాయతీ నూతన కార్యదర్శిగా ప్రవీణ్ కుమార్ నియామకం కాబడ్డారు. కాగా ఆయన బుధవారం స్థానిక పంచాయతీ కార్యలయంలో కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ నేపథ్యంలో గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు నూతనంగా బాధ్యతలు చేపట్టిన ప్రవీణ్ కుమార్‌ను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ పంచాయతీ అభివృద్ధిలో ఉత్తమ సేవలు అందించాల్సిందిగా పాలకవర్గ సభ్యులు కోరారు.




# పోడు రైతుల ఇక్కట్లు

-విద్యుత్, సాగుబోర్ల ఏర్పాటుకు నానా అగచాట్లు-ఎటూ తేల్చని ప్రభుత్వం..-మా పరిస్థితి ఏంటి..? : పోడు రైతుల గోడు

కారేపల్లి, ప్రభాతవార్త, మే 17

ఏజెన్సీ ప్రాంతంలో పోడు భూములు సాగుచేసుకుంటూ కొన్ని సంవత్సరాలుగా ఆ భూమి జీవనాధారమై బ్రతుకుతున్న ఆదివాసీ గిరిజన కుటుంబాల పరిస్థితి నేడు దయనీయంగా మారింది. గతంలో పాలకులు రీబ్యాక్ పాలసి పేరుతో పేదలను పోడును లాక్కునే ప్రయతన్నం చేసింది. అయితే ప్రజాసంఘాలు, గిరిజన రైతు సంఘాలు అండగా నిలబడటంతో ఏజెన్సీ ప్రాంతాలలో కాడెద్దులుగా మారి అరక పట్టిన మహిళలు పోడుతోనే ముడిపడి ఉన్నా పేదల జీవనానికి ప్రతిబంధకాలుగా కనిపించింది. అయినా నేటికి ప్రభుత్వ విదానం పోడు సాగుభూములపై సక్రమంగా లేకపోవడంతో గిరిజన రైతులు బోరు ఏర్పాటుచేసుకోవాలన్నా విద్యుత్ మీటర్‌కు డిడి కట్టాలన్నా నానా ఇబ్బందులు పడుతున్న వైనమిది... దీనికి సంబందించిన వివరాలు ఇలా ఉన్నాయి.. సింగరేణి మండలం చీమలపాడు, బాజు మల్లాయిగూడెం, రేలకాయలపల్లి, మాణిక్యారం, నానునగర్ తండా ప్రాంతాలలో అధిక శాతం గిరిజనులు పోడు సాగుపైనే ఆధారపడి జీవిస్తున్నారు. 2016లో అటవీ శాఖకు బాదితులకు మధ్య 20 రోజులకు పైగా పోడు భూముల్లో పోరాటం కొనసాగింది. అరకలకు కట్టిన ఎద్దులకు సైతం పారెస్ట్ కార్యాలయాల్లో నిర్బంధించిన క్రమంలో కాడెద్దులు బదులు మహిళల మెడపై అరక కానీ వెసుకుని కారేపల్లిలో పోడు సాగుచేసిన పోరాట దృశ్యం పోడు భూములపై ఒక ఉత్తేజాన్ని కలగజేసింది. ఈ క్రమంలో 23 మందిపై కేసులు



బనాయించినా పోడు సాగుదారులు దిగి రాలేదు.

హక్కులున్నా.. ఆంక్షలు సాగు

ఏజెన్సీలో పోడుపై ఆటవీ శాఖ కొన్ని సంవత్సరాల నండి బాదిత రైతులపై పోరు సాగుతూనే ఉంది. హక్కు పత్రాలు ఉన్న పోడులో సాగుపై అటవీశాఖ ఆంక్షలు పెట్టి రైతులను నానా ఇబ్బందుల పాలు చేసింది. పోడు భూమి స్వరూపాన్ని మార్చవద్దంటూ పోడు సాగుకు ట్రాక్టర్లను రానీయకుండా అడ్డుకుంది. పంట రక్షణకు బోర్లు బావులు తవ్వనియ్యలేదు. అటవీ సరిహద్దులంటూ పిల్లర్ల నిర్మాణం చేయడం కందకాలు తవ్వటం చేసింది. పోడు హక్కు పత్రాల ఆధారంగా ఐటిడిఎ మంజూరి చేసిన విద్యుత్ పోల్స్‌కు సైతం ఈ వివాధంలో ధ్వంసం చేసారు. 2005 తరువాత పోడు సాగు చేసినట్లు పచ్చదనం కూడా ఉందంటూ ఇచ్చిన హక్కులు చెల్లవంటూ అనేక మందికి పోడు దూరం చేయడానికి ప్రయత్నం చేసింది. 1967 సెక్షన్ 20 సి 7, 20బి 3 ప్రకారం పోడు సాగు నేరమని నోటీసులు అందిన పది రోజుల్లో భూమని వదలి వెళ్లాలని ఆదేశాలు జారీచేసారు. అయినా గిరిజన ప్రాంతాలలో రైతులు పడుతున్న ఇబ్బందులను వివిదరూపాల



ద్వారా ప్రబుత్వానికి తెలిపారు. కాగా నేడు వ్యవసాయ సీజన్ ఆరంబం అయ్యే ముందు తాము సాగుచేసుకుంటున్న భూముల్లో బోర్ల ఏర్పాటుతో పాటు గతంలో వేసిన బోర్లకు విద్యుత్ మీటర్లు ఏర్పాటుచేసేందుకు అనమతులు కావాల్సి వచ్చాయి. సింగరేణి మండలం చీమలపాడు ఇతర ప్రాంతాలకు చెందిన నలుగురు రైతులు మండల వ్యవసాయాదికారి కార్యాలయానికి వచ్చి తమ సమస్యలను వివరించారు. ముందుగా కొంతమందికి గతంలో జారిచేసిన ఆర్ఓఆర్ పట్టాల ఆధారంగా ప్రభుత్వం రైతుబంధు అందజేస్తుందని మరికొంత భూమికి రాలేదని బాదితులు కౌసల్య, బన్సీ, తెలిపారు. ప్రభుత్వం పోడు భూముల విషయంలో సరైన నిర్ణయం తీసుకుని అన్ని హక్కులు కల్పిస్తామని తెలుపుతూ కాలయాపన చేస్తున్నారే గానీ ఆచరణలో జాప్యం కావడంతో గిరిజన రైతులు అనుమతుల కోసం ఆపీసుల చుట్టూ తిరుగుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం సాగు చేసుకునే భూమిలో బోర్ల ఏర్పాటు, విద్యుత్ ఇతర పనులకు అనుమతులు ఇవ్వాల్సిందిగా బాదిత పోడు సాగు రైతులు కోరుతున్నారు.

# క్రీడా పోటీలు విజయవంతంగా ముగిశాయి

కామేపల్లి, మే 17, ప్రభాతవార్త :

సీఎం కప్ 2023 కార్యక్రమంలో భాగంగా 3రోజుల పాటు కామేపల్లి ప్రభుత్వం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన క్రీడా పోటీలు బుధవారం విజయవంతంగా ముగిశాయి. చివరి రోజు విజేతలుగా నిలిచిన వారికి బహుమతులను, సర్టిఫికెట్లను ఎంపీడీవో కుడుముల విజయభాస్కర్‌రెడ్డి, తహశీల్దార్ కోట రవికుమార్, ఎంపీవో జీవీఎస్‌లు అందజేశారు.



క్రీడా పోటీలలో ఖోఖో భాగంగా గోవింద్రాల టీం



ప్రథమ, గోపాలపురం ద్వితీయ బహుమతులను కైవసం చేసుకున్నారు. అదే విధంగా వాలీబాల్‌లో మద్దుపల్లి టీం మొదటి స్తానంలో, గోవింద్రాల రటీం 2వ స్దానంలో నిలిచాయి. కబడ్డీ గోవింద్రాల టీం మొదటి స్దానంలో, పెద్దలచ్చతండా టీం 2వ స్దానంలో నిలిచాయి. 400మీటర్స్ రన్నింగ్‌లో ఎల్ విక్రమ్ గోవింద్రాల, 100మీటర్స్ బాయ్స్‌లో ఏ సురేష్ కామేపల్లి , డి అశోక్ బాసిత్‌నగర్, 100మీటర్స్ గర్ల్స్ నందు బి మాధవి గోవింద్రాల మొదటి స్దానంలో గెలుపొందారు. విజేతలకు ఎంపీపీ బానోతు సునీత చేతుల మీదుగా మెడల్స్, సర్టిఫికెట్లు (ఎంపీపీ, జడ్పీటీసీ ఇతర ప్రజా ప్రతినిధుల సహకారంతో) డబ్బులు బహుమతి కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో కె వెంకటేశ్వర్లు, కామేపల్లి పీడీ జి సుధాకర్‌రావు, మండలంలోని ఇతర పీఈటీలు మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు అజ్మీర విజయలక్ష్మీ, రాజు



నాయక్, పంచాయితీ కార్యదర్శి పెండ్ర అనిల్‌కుమార్, పలువురు సర్పంచులు, ఇతర ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# 48వ రోజు కొనసాగుతున్న రిలే నిరాహార దీక్ష

ఆలేరు, మే 17, ప్రభాతవార్త:

ఆలేరు మున్సిపల్ పరిధిలో గత నాలుగు సంవత్సరాలుగా నిలిచిపోయిన రైల్వే అండర్ పాస్‌ను పూర్తి చేయాలని బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్ష బుధవారం నాటికి 48వ రోజు చేరుకుంది. దీక్షలో కూర్చున్న జిల్లా కార్యవర్గ సభ్యులు తోట మల్లయ్య సీనియర్ నాయకులు కటకం నందం పత్తి రాములుకు పూలమాలలకు బదులు నల్ల కండువాలు వేసి దీక్ష ప్రారంభించారు. ఈ సందర్భంగా పట్టణ అద్యక్షులు బడుగు జహంగీర్ మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా అండర్‌పాస్ నిర్మాణం ఎందుకు ఆగిపోయిందో అసలు నిధులు ఎందుకు మంజూరు కాలేదు తన చేతగానితనం అసమర్ధత నిర్లక్ష్యం ఏమితో ఆలేరు ఎమ్మెల్యే శ్రీ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి నిరాహార దీక్ష చేయబడి 48 రోజులు గడుస్తున్న స్పష్టమైన హామీ లేకపోవడం విచారకరమని చెప్పారు. ఈ కార్యక్రమంలో అండర్‌పాస్ సాధన కమిటీ కన్వీనర్ బందెల సుభాష్, కమిటీ సభ్యులు ప్రధాన కార్యదర్శి కటకం రాజు, కార్యదర్శి కుడికాల మురళి, వడ్డేమాన్ కిషన్, కటకం నందం, పత్తి రాములు, పూల హనుమంతు, కటకం వెంకటేష్ పాల్గొన్నారు.

## భగ్గు మంటున్న ఎండలు

-నీరు దొరకక మూగజీవాల ఇబ్బందులు



కారేపల్లి, ప్రభాతవార్త, మే 17

సింగరేణి మండలంలో గత నాలుగురోజులుగా బానుడి భగబగలు అధికం కావటంతో ఎండ వేడిమి ఉగ్రరూపం దాల్చింది. గత నాలుగు రోజులుగా 40 డిగ్రీల నుండి 47 వరకు ఉండటంతో రహదారులపై జనసంచారం పూర్తిగా నిలిచిపోయింది. ఇక పల్లె ప్రాంతాలలో మూగజీవాల పరిస్తితి ఆగమ్యగోచరంగా మారింది. ఒకవైపు నీరు దొరకక, మరోవైపు ఎండ వేడిమి తాళలేక చెట్లను ఆశ్రయిస్తున్నాయి. కాగా కారేపల్లిలో కొబ్బరిబోండాలు, శీతల పానీయాల దుకాణాలకు విపరీతమైన గిరాకీ ఏర్పడింది. కొబ్బరిబోండాలు లబించక అనేక మంది వేసవి తాపానికి తాళలేక శీతలపానీయాలకు ఎగబడుతున్నారు. ఇదిలా ఉంటే 24 గంటలు విద్యుత్ సరఫరా చేస్తున్నామని తెలుపుతున్న విద్యుత్ శాఖ స్తానికంగా కారేపల్లిలో వ్యాపారులను ఇతరులను సంప్రదిస్తే వాస్తవ పరిస్తితి అర్దమౌతుంది. ఎప్పుడు కరెంటు ఉంటుందో తెలియని పరిస్తితి నెలకొంది. బిల్లులు మాత్రం వసూలు చేసే విద్యుత్ అధికారులు విద్యుత సరఫరా విషయంలో తమ బాధ్యతలను విస్మరిస్తూన్నారంటూ విమర్శలు వస్తున్నాయి.

## ఆదివాసీ సదస్సును జయప్రదం చేయండి

కారేపల్లి, ప్రభాతవార్త, మే 17

ఈనె 21న వైజాగ్‌లోని డాబా గార్డెన్స్‌లో జరగనున్న అఖిల బారత ఆదివాసీ సదస్సును జయప్రదం చేయాలని అఖిల భారత రైతుకూలి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వై ప్రకాష్ పిలుపునిచ్చారు. మండలంలోని పేరుపల్లి పంచాయతీలో బుదవారం గోడపత్రికను ఆవిష్కరించారు ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ 170 చట్టం 2006, ఆర్టీఎ హక్కుల చట్టం పీసా చట్టాలను నిర్లక్ష్యం చేస్తూ కేంద్రం ప్రభుత్వం కార్పోరేట్ శక్తులకు ప్రయోజనం చేకూరుస్తుందని విమర్శించారు ఆదివాసీల న్యాయమైన పోరాటాలను బలపరుస్తూ జరిగే సదస్సుకు హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అలెం చంద్రయ్య, గురవయ్య, బాలరాజు, నాగేశ్వరరావు, కోటక్క, సుగుణ, మంగమ్మ, పుల్లారెడ్డి, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పరపల్లిలో కొనుగోలు కేంద్రం ప్రారంభం

చెన్నారావుపేట, మే 17, ప్రభాతవార్త

మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో బుదవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ మేరకు చెన్నారావుపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ శ్రీధర్‌రెడ్డి, సొసైటి వైస్ చైర్మన్ వంశీ, ఎంపిటిసి విజేందర్‌రెడ్డిలతో కలిసి కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు అందుబాటులో వచ్చేటువంటి కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలన్నారు. మధ్య దళారీలను నమ్మి మోసపోవద్దన్నారు. ప్రభుత్వం విధించిన ధర మేరకే కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వాహకులు ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు అందె వెంకటరాములు, మంతూర్తి అన్వేష్, సొసైటి సిబ్బంది రమేష్ తదితరులు ఉన్నారు.

## డీసీసీ అధ్యక్షులుగా పువ్వాల నియామకం పట్ల హర్షం

కామేపల్లి, మే 17, ప్రభాతవార్త :

ఖమ్మం జిల్లా డీసీసీ అధ్యక్షులుగా 2వ సారి పువ్వాల దుర్గాప్రసాద్ నియమితులు కావడం పట్ల పింజరమడుగు ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య, తాళ్ళగూడెం సర్పంచ్ లకావత్ సునీత, పంచాయితీ పాలకవర్గ సభ్యులు నల్లమోతు వెంకటనర్సయ్య, గ్రామ కాంగ్రెస్ కమిటీ పక్షాన బుధవారం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇట్ల చలమర్తి రామస్వామి రామస్వామి, దేవా తదితరులు పాల్గొన్నారు.




# నియోజకవర్గానికి రూ. 50 కోట్లు మంజూరు

## సీఎంను కలిసిన ఎమ్మెల్యే సండ్ర

*సత్తుపల్లి, మే 17, (ప్రభాతవార్త) :*

సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధికిగాను రూ. 50 కోట్లు నిధులను మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య బుధవారం పత్రికలకు తెలిపారు. నియోజకవర్గంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు కావాలని, పలు సార్లు ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లడంతో ప్రభుత్వం స్పందించి ఎస్‌డిఎఫ్ నిధులు రూ. 50 కోట్లు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు.


మంజూరైన నిధులతో నియోజకవర్గంలో సీసీ

రోడ్లు, మండల కేంద్రాలలో షాది ఖానాల నిర్మాణాలకు ప్రభుత్వం జీవో విడుదల చేసిందని ఆయన తెలిపారు. పెనుబల్లి మండల కేంద్రంలో షాదీ ఖానా నిర్మాణానికి రూ. 75లక్షలు, సీసీ రోడ్లు నిర్మాణాలకు, మండల కేంద్రాలలో ఇతరత్రా షాధీ ఖానా నిర్మాణాలకు ఒక్కొక్కటికీ రూ. 75 లక్షల చొప్పున మంజూరు చేస్తూ ప్రభుత్వం జీవో విడుదల చేసిందని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి నిధులు మంజూరు చేసినందుకు సీఎం కేసీఆర్‌కు నియోజకవర్గ ప్రజల తరుపున ఎమ్మెల్యే సండ్ర కృతజ్ఞతలు తెలిపారు.

## రోగులకు పండ్లు పంపిణీ చేసిన డాక్టర్ మట్టా



*సత్తుపల్లి, మే 17, (ప్రభాతవార్త) :*

ప్రముఖ వైద్యురాలు, ప్రజా సేవకురాలు, చైతన్య మహిళా మండలి అ ధ్యక్షురాలు, మాజీ ఎంపిపి శ్రీ॥ డాక్టర్ మట్టా ఆరోగ్యం అమ్మ జయంతి సందర్భంగా ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు బుధవారం డాక్టర్ మట్టా రాఘమయి, దయానంద్ ఆమె జ్ఞాపకార్ధంగా పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అత్త, మామలు ఆది నుంచి వైద్య సేవా రంగంలో ఉంటూ ప్రజలకు పలు రకాలుగా సేవలందిస్తూ మట్టా ఆరోగ్యంఅమ్మ ఎంపీపీగా పదవి కొనసాగించి నాడు ఎన్నో సేవా కార్యక్రమాలను ప్రజల కోసం చేశారని, ఆమె సేవలను స్మరించుకుంటూ రోగులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ వైద్యులు డాక్టర్ కిరణ్, సిబ్బంది, మాజీ ఎ ంపీపీ చల్లారి వెంకటేశ్వరరావు, దొడ్డా శ్రీనివాసరావు, మట్టా కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మరమ్మత్తులు పూర్తయ్యేదెన్నడో...?

*కల్లూరు, మే 17, (ప్రభాతవార్త)*



కల్లూరులోని బిసి బాలుర వసతిగృహం ప్రక్కన కల్లూరుకు నీళ్ళు వచ్చే మిషన్ భగీరథ పైప్‌లైన్ లీక్‌కు వచ్చి 15 రోజులు అవుతున్నా పట్టించుకునే నాధుడే కరువయ్యాడు. లీక్‌ను సరిచేసేందుకు గుంట త్రవ్వి మూడు రోజులు అవుతుంది. మరి ఈ మరమ్మత్తులు ఎప్పుడు పూర్తవుతాయో తెలియని పరిస్థితి. 15 రోజుల నుండి కల్లూరు పెద్ద చెరువు నుండి, 3, 4రోజులకోసారి కల్లూరు ప్రజలకు నీటి సరఫరా జరుగుతుంది. అవి కూడా బురద నీరు సరఫరా అవుతుంది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి త్వరగా మరమ్మత్తులు చేయించాలని ప్రజలు అధికారులను మొరపెట్టుకుంటున్నారు.

## మండుతున్న ఎండలతో ఉక్కిరిబిక్కిరవుతున్న ప్రజలు



*కల్లూరు, మే 17, (ప్రభాతవార్త)*

గత నాలుగు రోజుల నుండి కాస్తున్న ఎండలకు ప్రజలు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. కల్లూరు మండల పరిధిలోని పలు గ్రామాల్లో, పట్టణంలో సూర్యుడు ఉగ్రరూపం దాల్చుతుండటంతో అధిక ఉష్ణోగ్రతలు నమోదై వడగాల్పులు వీవటంతో ప్రజలు తట్టుకోలేకపోతున్నారు. నిత్యం రద్దీగా ఉండే ప్రధాన రహదారులు నిర్మానుష్యంగా మారుతున్నాయి. నెత్తిన నిప్పుల మంట పెట్టినట్లు ఉండటంతో వృద్దులు, పిల్లలు అల్లాడిపోతున్నారు. చల్లని పానీయాల షాపుల వద్ద కిక్కిరిసిపోతున్నారు. మండుతున్న ఎండలకు సెగ పుట్టిస్తున్న వేడిగాలులకు భయపడి ప్రజలు ఇండ్ల నుంచి బయటకు రాలేకపోతున్నారు. పగలు పూర్తిగా ఇండ్లకే పరిమితమవుతున్నారు. ఉదయం గం. 10.00ల నుంచే రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారుతున్నాయి. ప్రజలు అవసరమైతేనే తప్పా బయటకు రావద్దని వైద్యులు పలు సూచనలు చేస్తున్నారు.

## కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

*దుగ్గొండి, మే 17, (ప్రభాతవార్త)*

గ్రామీణ ప్రాంత ప్రజలు కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని స్థానిక సర్పంచ్ రేవూరి సురేందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని ముద్దునూరు గ్రామంలో సెర్ప్ డీఆర్‌డీఏ శ్రీరామ గ్రామైఖ్య సంఘం ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దూర ప్రాంతాలకు వెళ్లి సరుకులను విక్రయిస్తే రవాణా ఖర్చులు అధికం అవుతాయన్నారు. ప్రైవేటు వ్యాపారస్తుల వద్ద సరుకులను అమ్మితే తూకంలో మోసాలు జరుగుతాయన్నారు. మద్దతు ధర ఏ గ్రేడ్‌కు రూపాయలు 2060, కామన్‌గ్రేడ్ రూపాయలు 2040 ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి కొంగర అరుణ రవి, ఏపిఎం గుజ్జుల రాజ్‌కుమార్, వీవో అధ్యక్షులు బండి కల్పన, వీవో కార్యదర్శి శిరీష, సీసీ బాబు, వీవోఏ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి



*తల్లాడ, మే 17, (ప్రభాతవార్త)*

విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని ఎస్సై పి. సురేష్ అన్నారు. బుధవారం సీఎం కప్ ముగింపు కార్యక్రమంలో భాగంగా విజేతలకు ఎస్సై పి. సురేష్ ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావుతో కలిసి బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ క్రీడలు శారీరక దారుఢ్యం, మానసిక ఉల్లాసంతో పాటు స్నేహభావాన్ని పెంపొందిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ గంటా శ్రీలత, ఎంపిడిఓ బి. రవీంద్రారెడ్డి, ఎంపిడిఓ కొండపల్లి శ్రీదేవి, ఎంఈఓ దామోదర్ ప్రసాద్, సర్పంచ్ పొట్టేటి సంధ్యారాణి, తల్లాడ ఈఓ ఉమా, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, అధికారులు, ప్రజాప్రతినిధులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## నడికూడలో నూతన ఏటిఎమ్ సేవలు ప్రారంభం

*నడికూడ,(ప్రభాతవార్త):*

నడికూడ మండల కేంద్రంలో హిటాచి వారి ఏటిఎమ్ సేవలు బుదవారం నుండి ప్రారంభమయ్యాయి.నడికూడ బస్టాండ్ వద్ద కొత్తగా ఏర్పడిన ఏటిఎమ్ సెంటర్‌ను స్థానిక సర్పంచ్ ఊర రవిందర్ రావు ప్రారంభించారు.నూతనంగా ఏర్పడిన నడికూడ మండల కేంద్రంలో బ్యాంకింగ్,ఏటిఎమ్ సేవలు అందుబాటులో లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నందున ఇపుడు హిటాచి వారి ఏటిఎమ్ సేవలు ప్రారంభమవడం శుభపరిణామం అన్నారు.24 గంటలు సేవలు అందుబాటులో ఉంటాయని వినియోగదారులు ఉపయోగించుకోవాలని నిర్వాహకులు కొనిశెట్టి మునిందర్ తెలిపారు.ఈ కార్య క్రమంలో బీఆర్ఎస్ పార్టీ నడికూడ మండల అధ్యక్షుడు దుర్శెట్టి చంద్రమౌళి,హుజురాబాద్ నియోజక వర్గం బీఆర్ఎస్ నాయకులు తక్కళ్లపల్లి సత్యనారాయణ రావు,సంగని వేణు,నెవరుగొమ్ముల ప్రభాకర్‌రావు,నాగమల్ల ప్రణయ్,ఫణీంద్ర,శ్రీధర్,అశోక్,ఉప్పులు కుమార్ పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం మహిళా అధ్యక్షురాలుగా రాజేశ్వరి

*కొత్తగూడ, మే 17, (ప్రభాతవార్త)*

కొత్తగూడ మండల పద్మశాలి సంఘం మహిళా అధ్యక్షురాలుగా కుసుమ రాజేశ్వరి, ఉపాధ్యక్షురాలుగా పూల సరోజన, పేరాల రాజమణి, ప్రధాన కార్యదర్శి కుసుమ రజిని, సహాయ కార్యదర్శులు మెరుగు మణెమ్మ, సామల రమాదేవి, కోశాధికారిగా దేవులపల్లి పంచాక్షరి, సలహాదారులు కుడికాల సరస్వతి, పిట్టల విమల, గోరింటాల ధనలక్ష్మి, బాసాని అరుణ, మంచికట్ల సుజాత, పిట్ట శ్రీలత, ఎన్నికల పరిశీలకుడు మండల అధ్యక్షుడు కుసుమ రాజను బాబు, కోశాధికారి దేవులపల్లి రాజు, పిట్టల సదానందం వీరి ఆధ్వర్యంలో పద్మశాలి మహిళా సంఘం ఎన్నిక నిర్వహించారు.

## కొలనుపాక వాసికి సన్మానం

*ఆలేరు, మే 17, (ప్రభాతవార్త):*

ఆలేరు మండల కేంద్రంలో కొలనుపాక గ్రామానికి చెందిన గుర్రాల బాలకృష్ణ ముదిరాజ్ రవీంద్ర భారతిలో జరిగిన తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక పర్యాటన శాఖ మరియు మన స్నేహం ఫౌండేషన్, దివ్యాంగుల హక్కుల పోరాట సమితి సంయుక్త ఆధ్వర్యంలో సామాజిక సేవ చేసిన ప్రముఖులకు అవార్డు అందించి శాలువాతో సత్కరించి, సన్మానం చేశారు.

## కిష్టారం ఓసీలో పక్షోత్సవాలు



*సత్తుపల్లి, మే 17, (ప్రభాతవార్త) :*

మండల పరిధిలోని కిష్టారం ఓపెన్ కాస్టులో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ (సేఫ్టీ) గురవయ్య ఆదేశానుసారం జనరల్ మేనేజర్ జక్కం రమేష్ అనుమతితో కిష్టారం ప్రాజెక్టు ఆఫీసర్ ఎంవీ. నర్సింహారావు,, మేనేజర్ బుడగం రామకృష్ణ ఆధ్వర్యంలో బుధవారం రక్షణ మరియు అవగాహన పక్షోత్సవాలను నిర్వహించారు. ప్రతి వాహనాన్ని సేఫ్టీ ఫీచర్స్ కలిగి ఉండాలని, రేడియం స్టిక్కర్స్ మరియు ఎర్ర జెండా, రెడ్ కలర్ బేబుల్ లైటు కలిగి ఉండే విధంగా తగిన జాగ్రత్తలను తీసుకోవాలని ఉద్యోగులకు సూచించారు. గనిలో పని చేయడానికి తీసుకెళ్లడం, పని పూర్తి అయిన తరువాత తిరిగి వారిని జాగ్రత్తగా తీసుకొని రావడంలో ముఖ్య పాత్ర పోషించాల్సి ఉందని వారు అన్నారు. 15 రోజులు పక్షోత్స వాల కార్యక్రమంలో తీసుకోవాల్సిన రక్షణ చర్యలు గురించి, గనిలో ఉత్పత్తి, ఉత్పాదకతల గురించి తదితర అంశాలపై ప్రాజెక్టు అధికారి ఎంవి. నర్సింహారావు, మేనేజర్ బుడగం రామకృష్ణలు వివరించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీర్ వీర ప్రసాద్, రక్షణ అధికారి విక్రమ్, ఫిట్ సెక్రటరీ గద్దె మురళీ, మరియు ఉద్యోగులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి

*నెక్కొండ, మే 17, (ప్రభాతవార్త)*

ప్రతి ఒక్కరు తమలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించు కోవాలని ఎంపిపి జాటోలు రమేష్ అన్నారు. సీఎం స్పోర్ట్స్ కప్ 2023 నెక్కొండ మండలంలో ఎంపిపి ఆధ్వర్యంలో నిర్వహించగా కబడ్డీకి సంబంధించి అలంకానిపేట మొదటి స్థానంలో గెలుపొందింది. తోపనపల్లి రెండో స్థానంలో నిలవడం జరిగింది. వారికి ఫీల్డ్ సర్టిఫికేట్ ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిపి, జడ్పిటిసి, సర్పంచ్‌లు, మార్కెట్ కమిటీ చైర్మన్, ఎంపిడివో, ఎంఆర్వో, ఎస్ఐ, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, పిఈటిలు, అన్ని గేమ్లకు సంబంధించి పార్టిసిపెంట్స్ పాల్గొన్నారు.

# పాలకుల అసమర్ద విధానాలపై సమర శంఖం

## రూరల్ మండల పర్యటనలో కూనంనేని

ఖమ్మం (రూరల్), మే 17, ప్రభాతవార్త :

భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ఆధ్వర్యంలో జూన్ 4న కొత్తగూడెం పట్టణంలో చారిత్రాత్మక సభను నిర్వహించనున్నట్లు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తెలిపారు. పాలకుల నిర్లక్ష్య, విభజన ధోరణులు అవలంభిస్తున్న పాలకుల తీరుపై సమర శంఖం పూరించాలని ఆయన పిలుపునిచ్చారు. బుధవారం ఖమ్మం రూరల్ మండలంలో కస్నాతండా, వెంకటాయపాలెం, గూడూరుపాడు, పల్లెగూడెం తదితర గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా కస్నాతండాలో లాలయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో కూనంనేని మాట్లాడుతూ... బీజేపీ విధానాలు దేశ ప్రజలకు ఇబ్బందికరంగా మారాయన్నారు. సామాన్యులను వదిలి కార్పొరేట్ సేవలో మోడీ ప్రభుత్వం మునిగి తేలుతుందన్నారు. మతాన్ని అడ్డు పెట్టుకుని లబ్దిపొందాలని బీజేపీ



ప్రయత్నిస్తుందని కన్నడ ప్రజల తీర్పుతో మతోన్మాద రాజకీయాలకు కాలం చెల్లినట్టేనన్నారు. ఎక్కువ కాలం మతం మత్తులో దేశ ప్రజలను ఉంచలేరన్న వాస్తవాన్ని బీజేపీ గుర్తెరిగితే మంచిదన్నారు. మత చిచ్చు దేశానికి ప్రమాదకరమని సాంబశివరావు తెలిపారు. మోడీ యువశక్తిని నిర్వీర్యం చేస్తున్నారని ఉపాధి,. ఉద్యోగ కల్పన రంగాలను పూర్తిగా నిర్వీర్యం చేశారని దీంతో యువతలో నిరాశక్తి నెలకొందన్నారు. పూర్తిగా ప్రైవేట్ పరం చేస్తుండడంతో రిజర్వేషన్లు కొనసాగుతున్న బడుగు, బలహీన వర్గాలకు ఉపయోగం లేని పరిస్థితి ఏర్పడిందన్నారు. రాష్ట్రంలో పోడు సమస్యకు తక్షణం పరిష్కారం చూపాలని, ఇచ్చిన హామీలకు అనుగుణంగా తక్షణం పత్రాలను అందించాలని సాంబశివరావు డిమాండ్ చేశారు. డీలర్లు, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలన్నారు. డీలర్ల సమస్యకు సత్వర పరిష్కారం చూపాలని వారి న్యాయమైన డిమాండ్ల సాధనకు సీపీఐ మద్దతునిస్తుందన్నారు. కొత్తగూడెంలో జరిగే చారిత్రాత్మక సభకు సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి రాజా, జాతీయ నాయకులు నారాయణ, చాడ వెంకటరెడ్డి, అజీజ్ పాషా తదితరులు హాజరవుతారని ఆయన తెలిపారు. ఈ పర్యటనలో కూనంనేనితో పాటు సీపీఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహ్మద్ మౌలానా, జిల్లా కార్యవర్గ సభ్యులు అజ్మీర రామ్మూర్తి, మిడికంటి చిన్న వెంకటరెడ్డి, మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్, జిల్లా కౌన్సిల్ సభ్యులు యడ్లపల్లి శంకరయ్య, చెరుకుపల్లి భాస్కర్, సర్పంచ్ ఆశా, ఎంపీటీసీ రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# దిగ్విజయంగా సీఎం కప్ ముగింపు వేడుకలు

ముదిగొండ, మే 17, ప్రభాతవార్త :

ముదిగొండ మండల పరిధిలో ఈ నెల 15,16,17వ తేదీలలో జరిగిన సీఎం కప్ గ్రామీణ క్రీడోత్సవాలు బుధవారం మధ్యాహ్నంతో పూర్తి కాగా బహుమతి ప్రధాన కార్యక్రమం మండల పరిషత్ అభివృద్ధి అధికారి డి శ్రీనివాసరావు అధ్యక్షతన ముఖ్య అతిథిగా సీజీబీ మేనేజర్ వేడ్ ప్రసాద్, వైస్ చైర్మన్ దామోందర్, ముదిగొండ సర్పంచ్ మందరపు



లక్ష్మీ, వెంకన్న, డీటీ కరుణాకర్, ఎపీవో సూర్యనారాయణ,ఎంపీటీసీ ఆదినారాయణరెడ్డి,



పీడీ, పీఈటీలు, ఉపాధ్యాయులు, క్రీడాభిమానులు, క్రీడాకారులు, హెచ్ఎం వెంకటరామిరెడ్డిలు పాల్గొని బహుమతి ప్రధాన వెడుక క్రింద పొందుపరచి లిస్టు ప్రకారం అందజేశారు. కబడ్డీ పురుషులు వల్లాది విన్నర్, మిట్టగూడెం రన్నర్, ముదిగొండ తర్డ్, కబడ్డీ స్త్రీలు... ముదిగొండ విన్నర్, వాలీబాల్ పురుషులు... గంధసిరి విన్నర్, వెంకటాయపాలెం రన్నర్, ఖో ఖో పురుషులు.... ముదిగొండ సెల్కట్ కం విన్నర్, ముదిగొండ విన్నర్, 100మీటర్స్ పురుషులు... బి విక్రమం మేడేపల్లి, కె మధుబాబు అయ్యగారిపల్లి, బి దీలిప్ మేడేపల్లి, 100మీటర్లు స్త్రీలు... కె నవ్య వల్లాపురం, వి పూజిత ముదిగొండ, యువవర్షిమ్ మేడేపల్లి, 400మీటర్లు పురుషులు.... కె మధుబాబు అయ్యవారిపల్లి, బి దీలిప్ మేడేపల్లి, బి విక్రం మేడేపల్లి, 400మీటర్లు స్త్రీలు... పి యామిని వెంకటాపురం, యువ వర్షిత్ మేడేపల్లి, ఇ




పూజిత ముదిగొండ, పుట్‌బాల్ స్త్రీలు... యడవల్లి లు పాల్గొన్నారు.

# బీఎస్పీ జిల్లా కార్యదర్శిగా శ్రీనివాసరావు నియామకం

కామేపల్లి, మే 17, ప్రభాతవార్త :

కామేపల్లి మండలం పింజరమడుగు గ్రామానికి చెందిన చిప్పలపల్లి శ్రీనివాసరావు బీఎస్పీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శిగా నియమితులయ్యారు.

ఈ సందర్బంగా రాష్ట్ర అధ్యక్షులు డా॥ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆదేశాల మేరకు బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నిర్వహించిన జిల్లా కార్యవర్గ సమావేశంలో శ్రీనివాసరావుకు నియామక పత్రాన్ని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్ర కామేష్, జిల్లా అధ్యక్షులు ఇర్పా రవికుమార్ దొర, మాజీ అధ్యక్షులు మడకం ప్రసాద్ దొర అందజేశారు.

అనంతరం శ్రీనివాసరావు ఇల్లందు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతాయుతంగా సమర్దవంతంగా పనిచేస్తూ పార్టీ బలోపేతానికి, బహుజనుల సమస్యల పరిష్కారానికి రాజీ లేకుండా సైనికుల నిరంతరం శ్రమిస్తున్నారు. అతని కృషి, పట్టుదలను గుర్తించిన రాష్ట్ర, జిల్లా కమిటీలు జిల్లా కార్యదర్శిగా నియమించారు. జిల్లా కార్యదర్శిగా



నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షులు డా॥ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్ర కామేష్, జిల్లా అధ్యక్షులు ఇర్పా రవికుమార్ దొర, మాజీ అధ్యక్షులు మడకం ప్రసాద్ దొరలకు శ్రీనివాసరావులు కృతజ్ఞతలు తెలిపారు.

రానున్న ఎన్నికల్లో పార్టీ బలోపేతం, విజయ సాధనకు అహర్నిశలు శ్రమిస్తానని బహుజనులకు అండగా ఉండి సమస్యల పరిష్కారానికి అలుపెరగని పోరాటం నిర్వహించడం జరుగుతుందన్నారు. బహుజనుల




అభ్యున్నతి, బీఎస్పీ బలోపేతమే లక్ష్యంగా ముందుకు సాగడం జరుగుతుందన్నారు. తమ కృషికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. అనంతరం శ్రీనివాసరావు జిల్లా కార్యదర్శిగా నియమితులు కావడం పట్ల బీఎస్పీ నాయకులు, కార్యకర్తలు, బహుజనులు, ప్రజా ప్రతినిధులు, రాజకీయ పక్షాల శ్రేణులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.




## కాకరవాయిలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం



తిరుమలాయపాలెం, మే 17, ప్రభాతవార్త :

ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం పారిశుద్ధ్య వారోత్సవాలు భాగంగా కాకరవాయి గ్రామంలో గ్రామ సర్పంచ్ మౌనిక, శ్రీనివాస్, ఉప సర్పంచ్ మోర లింగారెడ్డి, పంచాయితీ కార్యదర్శి సాలే ఉపేందర్‌లు ప్రత్యేక చొరవతో గ్రామంలో సైడ్ కాల్వలో ఉన్న చెత్తను వెలికి తీసి డంపింగ్ యార్డ్‌కి తరలించారు. గ్రామంలో అంతర్గత రోడ్లకు ఇరువైపులా ఉన్న ముళ్ళకంపను తొలగించారు. గ్రామంలోని వీధి బజార్లను శ/భ్రపరిచారు. గ్రామపంచాయితీ ట్రాక్టర్ ద్వారా తడి పొడి చెత్తను సేకరించి సగ్రిగేషన్ షెడ్డుకు తరలించారు. జీపి సిబ్బంది పాల్గొన్నారు.

## వాలీబాల్, అథ్లెటిక్ క్రీడలు నిర్వహణ



ఖమ్మం (రూరల్), మే 17, ప్రభాతవార్త :

సీఎం కప్ 2023ను పురస్కరించుకొని ఈ నెల 15 నుండి 17వ తేదీ వరకు నిర్వహించు క్రీడా పోటీలలో భాగంగా బుధవారం వాలీబాల్, అథ్లేటిక్స్ క్రీడలు నిర్వహించారు. ఈ సందర్బంగా పోటీలలో గెలుపొందిన వారందరికి బెల్లం ఉమా అధ్యక్షులు, మండల ప్రజా జిల్లా స్దాయి పోటీలు అథ్లెటిక్స్, వాలీబాల్, కబడ్డి, ఖో ఖో క్రీడాకారులను ఖమ్మం రూరల్ మండలం నుండి ఎంపిక చేసి పంపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎంవి పాలెం , ఎంపీడీవో, పీడీ, పీఈటీలు, తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ నుండి బీఆర్ఎస్‌లో చేరిక

కామేపల్లి, మే 17, ప్రభాతవార్త :



కొత్తలింగాల గ్రామానికి చెందిన 25కుటుంబాలు టీడీపీని వీడి బీఆర్ఎస్‌లో బుధవరం చేరారు. లింగనబోయిన చందు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ధనియాకుల హన్మంతరావు సమక్షంలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పండగ నాగేంద్రబాబు, నరేష్, శ్రీను, కొత్తగట్టు శ్రీకాంత్, ధైదా పూజిత్, కొరివి కోటి, గంపల శ్రావణ్‌కుమార్, జక్క నరేష్, దరావత్ రాకేష్, తడికమల్ల గోపి, ముత్తమ్మ, నాగమణిలు పార్టీలో చేరారు.

# జిల్లాలో మరో రెండు డయాలసిస్ కేంద్రాలు

**- జిల్లా కలెక్టర్ అనుదీప్**

*కొత్తగూడెం, మే 17 - ప్రభాతవార్త:*

జిల్లాలోని మణుగూరు, ఇల్లెందులలో డయాలసిస్‌కేంద్రాలు సిద్ధమైనట్లు కలెక్టర్ అనుదీప్ తెలిపారు. జిల్లాకు మూడు డయాలసిస్ కేంద్రాలు మంజూరు కాగా అందులో రెండు కేంద్రాలు ప్రాంతీయ ఆస్పత్రి మణుగూరు, సామాజిక ఆరోగ్య కేంద్రం ఇల్లెందులలో ప్రారంభించడానికి సిద్ధం చేశ్యామని అన్నారు.





త్వరలోనే డయాలసిస్ సేవలు అందుబాటులోకి రానున్నాయని ఆయన చెప్పారు. ప్రస్తుతం జిల్లాలోని కొత్తగూడెం ఆస్పత్రిలో 5 మెషిన్లతో, ప్రాంతీయ ఆస్పత్రి భద్రాచలంలో 10 మెషిన్లతో డయాలసిస్ సేవలు అందిస్తున్నామని చెప్పారు. డయాలసిస్ రోగులకు ఈ రెండు కేంద్రాలు సరిపోక చాలా మంది వ్యాధిగ్రస్తులు వంతులు కోసం వేచి ఉండాల్సిన పరిస్థితి ఉండేదని, నిరీక్షించే వారని చెప్పారు. వ్యాధి గ్రస్తులకు సకాలంలో డయాలసిస్ సేవలు అందక ఇబ్బందులు పడుతున్నారని, కేంద్రాలు ప్రాంతీయ ఆస్పత్రి మణుగూరు, ఇల్లెందు సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో, అశ్వారావుపేటలో ఏర్పాటు చేసేందుకు నిధులు మంజూరు చేసినట్లు చెప్పారు. ఒక్కో కేంద్రానికి రూ.50 లక్షల చొప్పున మూడు కేంద్రాలకు రూ.1.50 కోట్లు మంజూరు అయినట్లు చెప్పారు. ప్రతీ కేంద్రంలో ఐదు యంత్రాలతో వ్యాధిగ్రస్తులకు సేవలు అందుబాటులోకి వస్తాయని అన్నారు. ఈ నెల చివరి వరకు సామాజిక ఆరోగ్య కేంద్రం అశ్వారావుపేటలో కూడా డయాలసిస్ కేంద్రం సేవలు అందుబాటులోకి తీసుకురానున్నట్లు చెప్పారు.

## గవర్నర్‌కు స్వాగతం పలికిన కలెక్టర్

*కొత్తగూడెం, మే 17 - ప్రభాతవార్త:*



రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందర్యరాజన్ జిల్లా పర్యటనలో భాగంగా బుధవారం తెల్లవారు జామున ప్రత్యేక రైలులో భద్రాచలం రోడ్ కొత్తగూడెం రైల్వే స్టేషన్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్, ఎస్పీ వినీత్, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఇతర అధికారులు ఆమెకు ఘనంగా స్వాగతం పలికారు. ప్రత్యేకంగా మొక్కలను బహుకరించారు.

## జగన్నాథపురం పంచాయతీకి జాతీయ స్థాయిలో అవార్డు రావడం పట్ల కలెక్టర్ హర్షం

*కొత్తగూడెం, మే 17 - ప్రభాతవార్త:*



నీటి సంరక్షణకు చేసిన కృషికి మన జిల్లాకు జాతీయ నీటి అవార్డుల విభాగంలో ముల్కలపల్లి మండలం జగన్నాథపురం గ్రామ పంచాయతీకి జాతీయ స్థాయిలో ప్రథమ బహుమతి అవార్డు సాధించింది. ఈ సందర్భంగా కలెక్టర్ అనుదీప్ హర్షం వ్యక్తం చేశారు. కేంద్ర జలమంత్రిత్వ శాఖ కార్యదర్శి నుంచి మన జిల్లా జాతీయ స్థాయిలో ప్రథమ స్థానంలో అవార్డు వచ్చినట్లు లేఖ పంపినట్లు చెప్పారు. నీటి సంరక్షణకు చేపట్టిన చర్యలు పలితంగా మన జిల్లాకు జాతీయ స్థాయిలో 2022 సంవత్సరానికి మొదటి అవార్డు సాధించామని, నీటి సంరక్షణ చర్యల్లో భాగస్వాములైన పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ సిబ్బందిని కలెక్టర్ అభినందించారు.

# జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం నేడు మహా ధర్నా

**జయప్రదం చేయాలి**

**టిడబ్ల్యూజేఎఫ్ పిలుపు**

*ఖమ్మం, మే 17, ప్రభాతవార్త:*



జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు పెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద గురువారం ఉదయం 10.గంటల నుంచి సాయంత్రం 4. గంటల వరకు నిర్వహించే మహా ధర్నాను విజయవంతం చేయాలని ఖమ్మం జిల్లా యూనియన్ కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాస్‌రెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో బుధవారం కరప్రతాలు ఆవిష్కరించి మాట్లాడారు. ఖమ్మంలో జరిగిన బీఆర్ఎస్ ఆవర్భావ సభలో ముఖ్యమంత్రి కేసీఆర్ జర్నలిస్టుల అందరికీ ఇళ్ల స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చి నేటికి 5నెలలు అవుతున్నా నేటి వరకు హామీ నెరవేర్చకపోవడం దారుణమన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కోసం ముందుండి పోరాడిన వారిలో జర్నలిస్టుల పాత్ర కీలకమైందన్నారు. గతంలో కొన్ని ప్రభుత్వాలు జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చాయని, పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో 9 ఏళ్లు అయినా వర్కింగ్ జర్నలిస్టులకుఉ ఇళ్ల స్థలాలు ఇవ్వకపోవడం, సరికాదన్నారు. కనీసం ఇళ్ల స్థలాలు ఇచ్చి అయినా రాష్ట్ర ఆవిర్భావం కోసం జర్నలిస్టులు పోరాడిన సార్థకత చేకూర్చాలన్నారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల విషయంలో రకరకాల కారణాలు చూపుతూ కాలయాపన చేస్తూ వచ్చిన ప్రభుత్వం సుప్రీం కోర్టు తీర్పు వెల్లడైన నేపథ్యంలో ఇకనైనా స్థలాలు ఇచ్చి ఆదుకోవాలన్నారు. తామేమే ప్రభుత్వానికి వ్యతిరేకం కాదని, జర్నలిస్టులకు ఇచ్చిన హామీ నెరవేర్చుకోవడం కోసమే ఈ మహాధర్నాను చేపట్టినట్లు తెలిపారు. పాత్రికేయ మిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని ధర్నాను విజయవంతం చేయాలని జిల్లా కార్యదర్శి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు సాతుపాటి రామయ్య, జిల్లా ఉపాధ్యక్షులు గరిడేపల్లి వెంకటేశ్వర్లు, సభ్యులు కె. శివారెడ్డి, ధనాలకోట రవి కుమార్, ఇ. వెంకేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం అభివృద్ధి పనులను సందర్శించిన వివిధ జిల్లాల కమీషనర్‌లు

*ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:*



ఖమ్మం కార్పొరేషన్ కార్యాలయం మేయర్ ఛాంబర్ నందు బుధవారం నిర్మల్, ఖానాపూర్, బైంసా, కమిషనర్లు మర్యాదపూర్వకంగా కలిసి పూల పక్కన అందజేశారు. ఖమ్మం నగర అభివృద్ధిలో భాగంగా ఖమ్మం నగరాన్ని ఏ విధంగా అభివృద్ధి చేశారు అనే అంశంపై ప్రత్యేకంగా మున్సిపల్ కార్యాలయం, కౌన్సిల్ సమావేశ మందిరం, గొల్లపాడు చానల్స్‌పై పార్కుల నిర్మాణం, లకారం ట్యాంక్బండ్, రోడ్లు, డివైడర్లు, ఇంటిగ్రేటెడ్ వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్, స్ట్రీట్ వెండర్ మార్కెట్, వివిధ ప్రాంతాలలో జరిగిన అభివృద్ధి పనులను సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈఈ కృష్ణాలాల్, బైంసా మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వరావు, నిర్మల్ కమిషనర్ రాజు, ఖానాపూర్ కమీషనర్ టి.మనోహర్, నాగేశ్వరరావు, డిఈ బైంసా, ఎంసీబీ, యాకుబ్ అలీ, బైంసా మున్సిపల్ ఏఈ శానిటేషన్ ఇన్స్పెక్టర్ అనీష్, బైంసా ఎంసీబీ తదితరులు పాల్గొన్నారు.

## పింక్ వస్త్రాలయాన్ని ప్రారంభించిన మేయర్ నీరజ

*ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:*



ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల 37వ డివిజన్ కస్బా బజార్ నందు ప్రొప్రైటర్ ఎస్.రఘుచే నూతనంగా ఏర్పాటు చేసిన యునైటెడ్ పింక్ వస్త్రాలయం ప్రారంభోత్సవ కార్యక్రమమును ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహర ప్రారంభించారు. అనంతరం జ్యోతిప్రజ్వల కార్యక్రమాన్ని నిర్వహించి షో రూమ్‌లో ఏర్పాటు చేసిన వస్త్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. యునైటెడ్ పింక్ ఖమ్మంలో ఏర్పాటు చేసిన ప్రొపైటర్ రఘుని అభినందించారు. హైదరాబాద్ లాంటి మహా నగరాలతో పోటీగా అభివృద్ధి చెందుతున్న ఖమ్మం నగరంలో మొట్టమొదటిసారిగా ఫ్రాంచెస్ తీసుకొని ప్రత్యేకంగా మహిళల కొరకు నాణ్యమైన వస్త్రాలను రెడీమెడ్ వేర్స్ మొదలగు వెరైటీలను తీసుకువచ్చి నందుకు వారికి శుభాకాంక్షలు తెలిపారు. మొదలగు వెరైటీలను తీసుకువచ్చినందుకు వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 24వ డివిజన్ కార్పొరేటర్ కమర్తపు మురళి, సుడా డైరెక్టర్ షేక్ ముక్తార్, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు చిన్ని కృష్ణారావు, రంగారావు, యునైటెడ్ పింక్ షోరూం కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గాప్రసాద్‌కు శుభాకాంక్షలు తెలిపిన బాలగంగాధర్

*ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:*



ఖమ్మం డిసిసి అధ్యక్షులుగా రెండవసారి పి.దుర్గప్రసాద్‌రావు తిరిగి నియమి తులైన సందర్భంగా ఖమ్మం అసెంబ్లీ ఏ బ్లాక్ అధ్యక్షులు జిల్లా కాంగ్రెస్ నాయకులు ఖమ్మం నగరపాలక సంస్థ మాజీ కార్పొరేటర్ యర్రం బాలగంగాధర్ తిలక్ దుర్గాప్రసాద్‌ను కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకంక్షలు తెలిపారు.